తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ| జనగాం |ములుగు నిర్మల్ |మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి కొమురం భీం అసిఫాబాద్
మహబూబాబాద్
శనివారం
18 అక్టోబర్ 2025
పేజీలు : 08





# జనజీవన స్రవంతిలోకి ఆశన్న!



## 35 ఏండ్ల తర్వాత జనంలోకి..

- ఆశన్న ఆధ్వర్యం లో 208 మంది లొంగుబాటు....
- 110 మంది మహిళలు,98 మంది పురుషులు



**ములుగు బ్యూరో,అక్టోబర్17(జనం సాక్షి):** వనం నుంచి జనం లోకి వస్తున్న 208 మావోయిస్టులు మొత్తం 153 వెపన్స్ ను సరెండర్ చేస్తూ పోలీసు అధికారుల ఆధ్వర్యం లో సీఎం ముందు లొంగిపోవడం జరిగింది.దీనికి కీలక నేత ఆశన్న ఆధ్వర్యం లో మిగిలిన మావోయిస్టు లొంగిపోవడం జరిగింది.ఆశన్న తో పాటు క్యాడర్ వైస్ గా లొంగిపోయిన మావోయిస్టు వివరాలు సిసిఎం నాయకుడు 01,డికేఎస్జెడ్సి 04, రీజినల్ కమిటీ మెంబర్ 01,డివిసిఎం 21మంది, ఏసిఎం లెవెల్ 61 మంది, పార్టీ నంబర్స్ 98 మంది, పిఎల్జిఏ నెంబర్, ఆర్పిసి మెంబర్ 22 మంది మొత్తం 208 మంది ఇందులో 110 మంది



మహిళలు 98 మంది పురుషులు లొంగిపోయారు. వారితోపాటు ఆయుధాలను సరెండర్ చేశారు. ఇందులో ఏకే 47 రైఫిల్స్ 19,ఎస్ ఎల్ ఆర్ రైఫిల్స్ 17, ఐఎన్ఎస్ఏఎస్ రైఫిల్స్ 23,ఐఎన్ఎస్ఏఎస్ ఎల్ఎంజి 01,303 రైఫిల్స్ 36, కార్బిన్ 04,బిజిఎల్ లాంచర్ 11, 12 బోర్/ సింగిల్ షాట్ 41 రైఫిల్స్, ఒక పిస్టల్ ను కలిపి మొత్తం 153 వెపన్స్ ను సీఎం ముందు ఇచ్చి లొంగిపోయారు.

ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం నర్సింగాపూర్ గ్రామంలో తక్కల్లపల్లి బిక్షపతిరావు సరోజన కు జన్మించాడు. ఇతనికి తమ్ముడు వాసు దేవరాజు ఇతను ప్రస్తుతం రైల్వే డ్రైవర్ గా పని చేస్తున్నాడు. చెల్లె సోమై లక్ష్మి తొర్రూరు మండలం ఎలికట్ల గ్రామంలో గతంలో మాజీ సర్పంచ్గా చేశారు. ఆశన్న చదువు ఐటిఐ, పాలిటెక్నిక్ డిప్లమా ఫాతిమా కాజీపేటలో పూర్తి చేశాడు. చదువుకునే వయసులోనే పీపుల్స్ వారు అనుబంధ సంస్థ అయిన (ఆర్.ఎస్.యు) రాడికల్ స్టూడెంట్ యూనియన్ లో ప్రధాన లీడర్ గా పనిచేశాడు. చదువు అనంతరం 1991లో వనంలోకి ఆశన్న వెళ్లిపోయారు. అనంతరం తన తండ్రి ఇంటి అడుగు స్థలంలో రెండు గుంటలు హనుమాన్ గుడికి విరాళముగా ఇచ్చి మిగిలిన భూమిని తన తండ్రి అమ్ముకొని హన్మకొండకు వెళ్లిపోవడం జరిగింది. తండ్రి బిక్షపతి రావు మరణించిన ఆశన్న ఇంటికి రాలేదు.

### మావోయిస్టు వర్గాల్లో బాంబును నిపుణుడుగా పేరు ఉన్న ఆశన్న...

మావోయిస్ట్ వర్గాల్లో 'బాంబు నిపుణుడు'గా పేరున్న తక్కెళ్ళపల్లి వాసుదేవరావు అలియాస్ ఆశన్న అలియాస్ రూపేశ్ అలియాస్ సతీష్ శుక్రవారం రోజున ఛత్తీస్గఢ్ సిఎం ఎదురు గా లొంగిపోయారు. ఆశన్న మందు పాతర తయారులో కీలక పాత్ర పోషించేవాడు. అందుకే మందు పాతర ఆపరేషన్ లో ఆశన్న టెక్నిక్ గా ఉంటాడని ముందు ఉంచేవారు. గతంలో అలిపిరి వద్ద సీఎం చంద్రబాబు పై దాడిలో ఆశన్న కీలక పాత్ర పోషించాడు. పార్టీలో కీలకపాత్రగా ఆశన్నను ముందుంచేవారు. అలాంటి ఆశన్న శుక్రవారం రోజున జనజీవన స్రవంతి లోకి వచ్చాడు.

# కొనుగోలు కేంద్రాల్లో రైతులకు మౌలిక సౌకర్యాలు కల్పించాలి

- జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి



**వరంగల్ ప్రతినిధి, అక్టోబర్ 17 (జనంసాక్షి):** జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి అన్నారు. శుక్రవారం డిసిసిబి భవన్ ఆడిటోరియం లో జెడ్పి సీఈఓ, ఇంచార్జి డిఆర్డీఓ రామిరెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి కిష్టయ్య, జిల్లా మేనేజర్ సంధ్యారాణి, జిల్లా మార్కెటింగ్ అధికారి సురేఖ, జిల్లా ఉద్యానవన అధికారి శ్రీనివాసరావు, డిఎం హెచ్ ఓ డాక్టర్ సాంబశివరావు, జిల్లా సహకార అధికారి నీరజ లతో కలిసి వరంగల్ డివిజన్ లో వరి ధాన్యం కొనుగోలు పై సన్నాహక, శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వానాకాలం 2025 -26 సంబంధించి ప్రభుత్వ ఆదేశాల ప్రకారం జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ సమర్ధవంతంగా నిర్వహించాలని,కొనుగోలు కేంద్రాలను లోతట్టు ప్రాంతాలలో ఏర్పాటు చేయకూడదని, కొనుగోలు ప్రక్రియకు అవసరమైన గన్నీ సంచులు, టార్పాలిన్లు, తేమ శాతాన్ని నిర్ధారించేయంత్రాలు సమకూర్చడం జరుగుతుందని తెలిపారు. వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా సాగేలా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని అదనపు కలెక్టర్ అన్నారు.ఈ కార్యక్రమంలో కొనుగోలు కేంద్రాల ఇంచార్జిలు, సీఓలు, డిఆర్డీఓ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# టెక్నాలజీ యుగంలోనూ రోడ్డుపైన క్షుద్రపూజలు!



**భీమదేవరపల్లి, అక్టోబర్ 17 (జనం సాక్షి) :** సైన్స్ అండ్ టెక్నాలజీ వేగంగా అభివృద్ధి చెందుతున్న తరుణంలోనూ కొందరు ఇప్పటికీ మూఢనమ్మకాలు వదలలేకపోతున్నారు. 5జీ నుంచి 6జీ యుగంలోకి అడుగుపెడుతున్న దేశంలోనూ భూతాలు, దెయ్యాలు పేరుతో క్షుద్రపూజలు జరుగుతుండటం ఆందోళన కలిగిస్తోంది. అనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొప్పూరు గ్రామంలో గురువారం రాత్రి ఏడు గంటల సమయంలో ప్రధాన రహదారిపై గుర్తు తెలియని వ్యక్తులు క్షుద్రపూజలు నిర్వహించారు. రోడ్డుమీద పసుపు కుంకుమ చల్లడంతో పాటు నిమ్మకాయలు కొబ్బరికాయలు అన్నముద్దలను విస్తారాల్లో ఉంచారు. ఈ దృశ్యం చూసిన గ్రామస్థులు భయాందోళనకు గురయ్యారు. ప్రధాన రహదారికి ఇరువైపులా ఇళ్లు రెండు కిరాణా దుకాణాలు ఉండటంతో ప్రతిరోజూ ప్రజలు ఆ మార్గంలో రాకపోకలు సాగిస్తారు. అయితే గురువారం రాత్రి జరిగిన ఈ ఘటనతో చాలా మంది రోడ్డుపైకి రావడానికి వెనుకంజ వేస్తున్నారు. స్థానికుల సమాచారం ప్రకారం ఎవరైనా అనారోగ్యంతో బాధపడితే వారిపై నుంచి తిప్పిన వస్తువులను రోడ్డుపై ఉంచుతున్నారు. ఇది ఆచారం పేరుతో జరుగుతోంది అని తెలిపారు. ఇలాంటి మూఢనమ్మకాల వల్ల ప్రజలు భయపడుతున్నాం అని అంటున్నారు. ఇలాంటి వాళ్లపై అధికారులు వెంటనే స్పందించి క్షుద్రపూజలు చేసే వారిపై చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేశారు.

# ఎస్బిఐ మినీ బ్యాంకులో రూ.59 వేలు గోల్‌మాల్!

- వేలిముద్ర పెట్టించుకుని స్వాహా చేసిన ఎస్ బిఐ మినీ బ్యాంక్ ఆర్గనైజర్...
- లబోదిబోమంటున్న బాధితుడు....
- కుటుంబ సభ్యులతో వినియోగదారుల సేవ కేంద్రం ముందు ఆందోళన
- ఎస్ బిఐ బ్యాంకు ఉన్నతాధికారులు న్యాయం చేయాలని వేడుకోలు...
- ఉప్పరపల్లిలో వెలుగులోకి వచ్చిన సంఘటన

**చెన్నారావుపేట, అక్టోబర్ 17 (జనం సాక్షి):** ఎస్ బిఐ మినీ బ్యాంకు (వినియోగదారుల సేవా కేంద్రం)లో డబ్బులు గోల్ మాల్ అయిన సంఘటన మండలంలోని ఉప్పరపల్లి మిగతా 10లో..



## మందుల షాపు ప్రారంభోత్సవంలో

### ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



**రేగొండ,అక్టోబర్ 17 (జనంసాక్షి):** యువత స్వయం ఉపాధిని సృష్టించుకుని సమాజంలో ఉన్నత స్థాయికి ఎదగాలని భూపాలపల్లి శాసనసభ్యుడు గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శుక్రవారం మండలంలోని భాగిర్తిపేట గ్రామంలో బోయిని రాజు సంధ్య దంపతుల శ్రీ లక్ష్మీనరసింహ అనన్య మెడికల్ స్టోర్ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే పాల్గొని తన చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువకులు కాలాన్ని వృధా చేయకుండా ఆయా రంగాలలో స్వయం ఉపాధిని సృష్టించుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు నరసయ్య, నాయకులు,షబీర్, వెంకటస్వామి, నీరటి భద్రయ్య, ఉపేందర్, రఘుపతి, శ్రీను, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

### నేషనల్ జనరల్ సెక్రెటరీగా మహమ్మద్ సైదులు పాషా



**గణపురం, అక్టోబర్ 17(జనంసాక్షి):** నేషనల్ జనరల్ సెక్రెటరీగా మహ మ్మద్ సైదులు పాషా ఎన్నికయ్యారు. జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు ఆల్ ఇండియా పసుమాంబ దళిత్ ముస్లిం ఓ బి సి వెల్ఫేర్ అసోసియేషన్ నేషనల్ ఫౌండర్ ప్రెసిడెంట్ ఫకీర్ జాంగిర్ భాష ఈ ఎన్నికను శుక్రవారం ప్రకటిం చారు. ఈ కార్యక్రమంలో బిసి రాష్ట్ర నాయకులు చారి ఎమ్మార్పీఎస్ నాయ కులు జడ్చర్ల జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మాజీ యాదయ్య లు పాల్గొన్నారు.

## నూతన ఎంఈఓ ను కలిసిన

### ట్రస్మ జిల్లా నాయకులు



**గణపురం, అక్టోబర్ 17(జనంసాక్షి):** గణపురం మండల విద్యాధికారిగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎండి అఫ్రోజ్ అహ్మద్ ను శుక్రవారం విద్యా వనరుల కేంద్రంలో జిల్లా ట్రస్మా అధ్యక్షులు ఉడుత సాంబయ్య యాదవ్ ఆధ్వర్యంలో ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే అందజేసి శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా జిల్లా కోశాధికారి గ్యాందంగి సతీష్, ఎంజీఎం పాఠశాల చెల్పూర్, ఫ్రొబెల్ పాఠశాల నుండి పబ్బా శంకర్ గౌడ్, నారాయణ స్కూల్ నుండి శశిధర చారిలు పాల్గొన్నారు.

## రాష్ట్ర బంద్ కు సిపిఐ పూర్తి మద్దతు

రామకృష్ణాపూర్, అక్టోబర్ 17(జనంసాక్షి): బి.సి. ఐక్య వేదిక ఇచ్చిన రాష్ట్ర బంద్ కు సిపిఐ పార్టీ పూర్తి మద్దతు ఇస్తున్నట్లు ఆ పార్టీ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్, పట్టణ కార్యదర్శి మిట్టపల్లి శ్రీనివాస్ తెలిపారు. స్థానిక పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఖచ్చితంగా ఇవ్వాలని, కోర్టు స్టే వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. బిజెపి ప్రజాప్రతినిధులు కేంద్ర ప్రభుత్వంతో చర్చించి 42 శాతం రిజర్వేషన్ కల్పించి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించే విధంగా కృషి చేయాలన్నారు. పట్టణ వర్తక, వాణిజ్య వ్యాపారస్తులు, విద్యా సంస్థలు, అన్ని వర్గాల సంఘాలు ఈ బంద్ కు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర పార్టీ సమితి సభ్యులు ఇప్పకాయల ఇంగయ్య, జిల్లా సమితి సభ్యులు పాల్, గోపి, సాంబయ్య, మొండి, కొమురయ్య, దేవానంద్, రవి రాజన్న, రాయలింగు పాల్గొన్నారు.




## బీసీ బందుకు మద్దతు పలికిన తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం

**భూపాలపల్లి, అక్టోబర్ 17 (జనంసాక్షి):** భూపాలపల్లి ఏరియా తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం కార్యాలయంలో బీసీ బందుకు మద్దతుగా దాసరి జనార్ధన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కామెర గట్టయ్య మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బిసిలకు 42% రిజర్వేషన్ ఇవ్వాలని రాష్ట్ర శాసనసభ ఏకగ్రీవంగా తీర్మానించింది. రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42% శాతాన్ని చట్టంగా జీవో 9 ని విడుదల చేసింది. బీసీలకు స్థానిక సంస్థల తో పాటు విద్యా, ఉద్యోగ రిజర్వేషన్లు 42 శాతం చేయడాన్నీ జీర్ణించుకోలేని జాగృతి రెడ్డి సామాజిక వర్గానికి చెందిన కొందరు వ్యక్తులు హైకోర్టుకు పోగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ చెల్లదు అని కొన్ని వారాలు హైకోర్టు స్టే ఇవ్వగా. స్టే ఇవ్వడాన్ని నిరసిస్తూ తెలంగాణ రాష్ట్రంలోని అన్ని బీసీ సంఘాలు అక్టోబర్ 18న రాష్ట్ర బందును ప్రకటించాయి. రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్లను అమలు చేయాలని 18న జరిగే బందును జయప్రదం చేయాలని, రాష్ట్రంలోని రైతులు, ప్రజలు, విద్యార్థులు, ప్రజాస్వామిక వాదులు, మేధావులు రాష్ట్ర బంద్ లో పాల్గొని ను



జయప్రదం చేయాలని తెలంగాణ జన సమితి తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం రాష్ట్ర కమిటీ విజ్ఞప్తి చేసింది. ఈ కార్యక్రమంలో టిఎస్‌యుఎస్ కార్మిక సంఘం నాయకులు దాసరి జనార్ధన్, కాసర్ల ప్రసాదరెడ్డి, నామాల శ్రీనివాస్, రాళ్ల బండి బాబు, జయశంకర్ ,లక్ష్మీనారాయణ,సిల్వరి మనోజ్ ,చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## 18న రాష్ట్ర బంద్‌ను విజయవంతం చేయాలి

- బీసీ సంఘాల జేఏసీ కో కన్వీనర్ పోతర్ల మల్లికార్జున్

**గణపురం అక్టోబర్ 17 (జనంసాక్షి):** స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల సాధన లక్ష్యంగా ఈ నెల 18న నిర్వహించనున్న తెలంగాణ రాష్ట్ర బంద్‌ను విజయవంతం చేయాలని బీసీ సంఘాల జేఏసీ జిల్లా కో-కన్వీనర్ పోతర్ల మల్లికార్జున్ పిలుపునిచ్చారు. జిల్లా బీసీ ఐక్య వేదిక ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ ఆవరణలో సన్నాహకంగా సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా జేఏసీ చైర్మన్ పైడిపల్లి రమేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సమావేశంలో మల్లికార్జున్ మాట్లాడుతూ స్థానిక సంస్థల్లో బీసీల రిజర్వేషన్ శాతాన్ని 42 శాతానికి పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవోను న్యాయస్థానం నిలిపివేయడం దురదృష్టకరమని విచారం వ్యక్తం చేశారు. ఈ నిర్ణయం బీసీ సామాజిక వర్గాల ఆకాంక్షలకు విరుద్ధమని, రిజర్వేషన్ల పెంపునకు సంబంధించి ఎదురవుతున్న సవాళ్లను సంఘటిత పోరాటంతో ఎదుర్కోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ లక్ష్యంతోనే రాష్ట్రవ్యాప్తంగా ఈ నెల 18న బంద్ నిర్వహించనున్నట్లు తెలిపారు. బీసీ సంఘాలతో పాటు సమాజంలోని అన్ని వర్గాలు ఈ బంద్‌కు సహకరించాలని మల్లికార్జున్ కోరారు. రిజర్వేషన్ల సాధన కోసం ఐక్యంగా పోరాటం చేయాలని, ఈ బంద్‌ను విజయవంతం చేయడం ద్వారా బీసీల హక్కులను కాపాడుకోవాలని ఆయన సూచించారు. అనంతరం మండల కమిటీని ఎన్నుకున్నారు.



ఈ ఎన్నికల్లో మండల జేఏసీ చైర్మన్ గా బత్తిని శివశంకర్ గౌడ్, వర్కింగ్ చైర్మన్ గా పెంచాల రవీందర్, కో చైర్మన్లుగా కందుకూరి బ్రహ్మచారి, గొర్రె రవి యాదవ్, ఉల్లంగుల రాజు, మార్క కుమార్ గౌడ్, ఎర్రగొల్ల రాజు యదవ్, మామిడి రమేష్, కాంబత్తుల ప్రభాకర్ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లా జేఏసీ వర్కింగ్ చైర్మన్ గట్ల రాజన్న, మహిళా చైర్మన్ మేకల రజిత, మహిళా వర్కింగ్ చైర్మన్ జంబోజు పద్మావతి, కో చైర్మన్ తాటి వెంకన్న పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డికి పాలాభిషేకం



**చిట్యాల, అక్టోబర్ 17 (జనంసాక్షి):** ఇద్దరు పిల్లలకు మించి సంతానం ఉన్నవారు స్థానిక ఎన్నికల్లో పోటీ చేసేందుకు కేబినెట్ సమావేశంలో అర్హులుగా సీఎం నిర్ణయాన్ని హర్షిస్తూ శుక్రవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గూట్ల తిరుపతి ఆధ్వర్యంలో మండల కేంద్రంలో సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. గత 30 సంవత్సరాల నుండి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఉన్నప్పుడు 1995లో నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ముగ్గురు పిల్లల సంతానం ఉంటే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయుట హనర్హులని జీవో తీసుకొచ్చారు . అప్పటినుండి ముగ్గురు సంతానం కలిగిన వారు రాజకీయానికి దూరంగా ఉన్నారు. సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన క్యాబినెట్ సమావేశంలో ఇద్దరి కంటే ఎక్కువ పిల్లలు ఉన్న స్థానిక సంస్థల్లో పోటీకి అర్హులని జీవోను తీసుకొచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుకు మండల ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దబ్బేట రమేష్, దొడ్డి కిష్టయ్య, రాజేష్ కన్నా, మటిక రవీందర్, సిరిపురం కుమారస్వామి, గడ్డం కొమురయ్య, గుండెపు రెడ్డి రవీందర్ రెడ్డి, బుర్ర శ్రీనివాస్ గౌడ్, దేవేందర్రావు తదితరులు పాల్గొన్నారు.

## ఆఫర్ల పేరుతో సైబర్ మోసాలకు గురికావద్దు

### బెల్లంపల్లి వన్ టౌన్ సీఐ శ్రీనివాసరావు



**బెల్లంపల్లి, అక్టోబర్ 17, (జనంసాక్షి):** దీపావళి పండగ సందర్భంగా ఆఫర్ల పేరుతో సైబర్ మోసాలకు గురికావద్దని బెల్లంపల్లి వన్ టౌన్ సీఐ శ్రీనివాసరావు సూచించారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడు తూ దీపావళి పండుగ సందర్భంగా స్పెషల్ ఆఫర్ల పేరుతో సైబర్ మోసగాళ్లు సోషల్ మీడియా, వాట్సాప్, ఎస్ఎంఎస్ ల ద్వారా నకిలీ వెబ్‌సైట్లు, లింకులు పంపి ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. ఈ లింక్‌ల ద్వారా షాపింగ్ ఆఫర్లు, లాటరీలు, గిఫ్ట్ కూపన్లు వంటి ప్రలోభాలు చూపి డబ్బు లు వసూలు చేస్తున్నారని వివరించారు. ఇలాంటి ఫేక్ లింక్‌లు, వెబ్‌సైట్లలో మీ వ్యక్తిగత వివరాలు, బ్యాంక్ వివరాలు ఇవ్వకూడదన్నారు. తెలం గాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో నివేదిక ప్రకారం, అక్టోబర్ 1 నుండి ఇప్పటి వరకు రాష్ట్రవ్యాప్తంగా 390 మంది బాధితులు ఈ రకమైన మోసాలకు గురై రూ. ఎనిమిదిన్నర లక్షలు కోల్పోయారన్నారు. అధికారిక వెబ్‌సైట్లు, యాప్‌ల ద్వారానే షాపింగ్ చేయాలని సూచించారు. సోషల్ మీడియా లింక్‌లు, ఏపీకే ఫైల్‌లు క్లిక్ చేయకూడదన్నారు. అధికారిక వెబ్‌సైట్లలో ఉన్న కస్టమర్ కేర్ నంబర్లను మాత్రమే ఉపయోగించాలన్నారు. ముందుగా చెల్లింపులు చేయకూడదని, సాధ్యమైనంత వరకు కాష్ ఆన్ డెలివరీ విధానాన్ని ఎంచుకోవాలన్నారు. సైబర్ మోసాలకు గురైతే వెంటనే 1930 నంబర్‌కు కాల్ గాని, www.cybercrime.gov.in వెబ్‌సైట్‌లో ఫిర్యాదు చేయాలన్నారు.

# నేటి బంద్‌ను విజయవంతం చేయాలి

• బీసీ సంఘం అధ్యక్షుడు పొన్నం నారాయణ గౌడ్




నిర్మల్ బ్యూరో, అక్టోబర్17, (జనంసాక్షి): స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయాలని ఈనెల 18 న చేపడుతున్న రాష్ట్రవ్యాప్త బంద్ ను విజయవంతం చేయాలని జిల్లా బీసీ సంఘం అధ్యక్షుడు పొన్నం నారాయణ గౌడ్ పిలుపునిచ్చారు. శుక్రవారం నిర్మల్ ప్రెస్ క్లబ్ లో ఆయన మాట్లాడారు. అగ్ర కులాలు వారు ఓర్వలేక హైకోర్టు లో కేసు వేసి అడ్డుకుంటున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలను నమ్మిస్తూ.. రాజకీయ డ్రామా చేస్తుందని మండి పడ్డారు. రాజకీయంగా బీసీలను ఎదగకుండా అడ్డుపడుతున్నారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 60 శాతం ఉన్న బీసీలకు రాజకీయంగా వెనుకకు నెట్టుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 42 శాతం రిజర్వేషన్ అమలు కాకుండా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తే.. రాష్ట్రవ్యాప్తంగా రా0స్తారోకోలు, బంద్ లు పాటిస్తూ.. ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. బంద్ కు అన్ని పార్టీలు మద్దతు తెలిపాయని, ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా బంద్ పాటించాలని కోరారు.ఇందులో బీసీ సంఘం జాతీయ నాయకులు అనుముల భాస్కర్, డాక్టర్ కత్తి కిరణ్, అశోక్ నాయక్ , ప్రశాంత్ , శివాజీ గౌడ్, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

## బీసీ జేఏసీ బందుకు సంపూర్ణ మద్దతు ప్రకటించిన ట్రస్మా




నస్పూర్ (జనంసాక్షి): రాష్ట్రవ్యాప్తంగా నేడు బీసీ జేఏసీ చేపట్టిన బందుకు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు ప్రైవేట్ పాఠశాలల సంఘం ట్రస్మా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లెత్తుల రాజేంద్రపాణి,మంచిర్యాల జిల్లా ట్రస్మా అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్ శుక్రవారం నస్పూర్ శ్రీరాంపూర్ ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిసి సంఘాల బంధు పిలుపులో భాగంగా నేడు జిల్లాలో ప్రైవేట్ పాఠశాలలు స్వచ్ఛందంగా సెలవులు ప్రకటిస్తున్నట్లు వెల్లడించారు .విద్యా, ఉద్యోగం,రాజకీయంగా అన్ని రంగాలలో బిసి లకు 42శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షుడు బత్తిని దేవన్న,అసోసియేట్ ప్రెసిడెంట్ ఉపేందర్, కోశాధికారి రామకృష్ణారెడ్డి,నస్పూర్ మండల అధ్యక్షుడు మైదం రామకృష్ణ,పూట్ల సత్యనారాయణ,నాయకులు జుల్ఫికర్,తిరుపతి,మానస పాల్గొన్నారు.

# సీపీఆర్ పై అవగాహన కార్యక్రమం



శ్రీరాంపూర్(జనంసాక్షి): సిపిఆర్ అవగాహన వారోత్సవాలలో భాగంగా శ్రీరాంపూర్ పోలీస్ స్టేషన్ లో నస్పూర్ పి. హెచ్.సి మెడికల్ ఆఫీసర్ వెంకటేష్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బందికి సిపిఆర్ పై అవగాహన శిక్షణ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. గుండెపోటుకు గురైన వ్యక్తికి తక్షణ సహాయంగా బేసిక్ లైఫ్ సపోర్ట్,సిపిఆర్ చేయడం వలన కలిగే లాభాలను, పనితీరును మెడికల్ ఆఫీసర్ పోలీస్ సిబ్బందికి వివరించారు.అత్యవసర సహాయంలో 108 సేవలను వాడుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఐ సంతోష్,నస్పూర్ సి. హెచ్.ఓ నమ్ దేవ్,108 ఇఎంఇ సంపత్,ఇఎంటి లక్ష్మణ్,పైలట్స్ దేవయ్య,అరవింద్ ,పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సీజేఐ గవాయి పై దాడి దేశానికే అవమానం

### ఎమ్మార్పీఎస్ నాయకులు



బచ్చన్నపేట అక్టోబర్ 17 (జనంసాక్షి): భారతదేశ అత్యున్నతర న్యాయస్థానం సుప్రీంకోర్టు న్యాయమూర్తి బి ఆర్ గవాయి పై దాడి చేయడం దేశానికే అవమానమని ఆయనకే రక్షణ లేనప్పుడు సామాన్య దళితుల పరిస్థితి ఏంటి అని బచ్చన్నపేట మండల ఎమ్మార్పీఎస్ నాయకులు అన్నారు. శుక్రవారం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు నిరసన తెలిపి స్థానిక తహసిల్దార్ కు మెమోరండం అందించిన అనంతరం వారు మాట్లాడుతూ సుప్రీం కోర్టు చీఫ్ జడ్జెస్ బి ఆర్ గవాయి మీద దాడి చేసిన వ్యక్తిపై కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలి దాడి వెనుక ఉన్న శక్తులను గుర్తించి వారికి కూడా శిక్షపడేలా స్వతంత్ర దర్యాప్తు చేయాలి అందుకోసం సుప్రీంకోర్టులో ప్రజాస్వామిక వాదులుగా గుర్తించబడ్డ సీనియర్ జడ్జీలతో విచారణ చేయించాలి అన్నారు. ఇలాంటి సంఘటన పునరావృత్తం కాకుండా తగు చర్యలు తీసుకునేలా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తగిన చర్యలు చేపట్టాలి చీఫ్ జడ్జిస్ మీద జరిగిన దాడి అన్నగారి కమైందని ఈ దాడి ప్రజాస్వామిక స్ఫూర్తి రాజ్యాంగం మీద జరిగిన దాడిగానే ఉన్నదని దాడిని సమస్త భారతీయులను దుర్భానికి గురిచేసింది దళిత పీడిత వర్గాల ప్రజలను తీవ్ర మనోవేదనకు గురిచేసింది అందువల్ల దేశ ప్రజలందరూ ఈ దాడిని ఖండించాలన్నారు. దళితుడైన బిఆర్ గవాయి సుప్రీంకోర్టు చీఫ్ జడ్జిస్ కావడం కొన్ని ఆధిపత్య శక్తులు జీర్ణించుకోలేకపోతున్నాయి అందుకే కక్షపూరితంగా ఈ దాడికి తెగబడ్డారు కావున ఈ దాడికి పాల్పడ్డ వ్యక్తి మీద తక్షణమే కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని అలాగే దాడికి వెనక ఉన్న శక్తులను గుర్తించి వారికి శిక్షలు పడేలా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్‌పి మండల ఇన్చార్జ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాకాల కుమారస్వామి మాదిగ.జిల్లా నాయ కులు నల్ల అంజయ్య మాదిగ.మండలంలోని ఎమ్మార్పీఎస్ శ్రేణులు జింగిటి సుధాకర్ మాదిగ మండల సీనియర్ నాయకులు అల్వాల నర్సింగరావు. జిల్లా నాయకులు బిచ్చల నరసింహులు. సురేష్. బందారం సురేష్. కొమ్ము శ్రీకాంత్.భాను. చింటూ. సంపత్ మాది పాల్గొన్నారు.

## బీసీ బందుకు సంపూర్ణ మద్దతు తెలపాలి



శాయంపేట, అక్టోబర్ 17 (జనంసాక్షి): 42% బీసీ రిజర్వేషన్ల సాధనే ధ్యేయంగా అక్టోబర్ 18 న జరగబోయే బీసీ బంధుకు సంపూర్ణ మద్దతు తెలపాలని ,శాయంపేట మండలం లోని వర్తక, వాణిజ్య యాజమానులకు అలాగే మండలంలోని పలు విద్యా సంస్థల యాజమాన్యాలను కలిసి సంపూర్ణ మద్దతు ఇవ్వాలని కోరిన బీఆర్ఎస్ పార్టీ బీసీ నాయకులు. ఈ కార్యక్రమంలో గు0డు రవిందర్ , నిమ్మల మహేందర్, బగ్గి రమేష్ ,సారయ్య ,ప్రభాకర్, సాయి ,విజయ్, గోపి పాల్గొన్నారు.

## ఆర్టిఐ మండల కన్వీనర్ గా రామ్ రెడ్డి నియామకం



చిట్యాల, అక్టోబర్ 17 (జనంసాక్షి): మండలంలోని చింతకుంట రామయ్య పల్లె గ్రామానికి చెందిన ఏలేటి రామ్ రెడ్డిని,యునైటెడ్ ఫోరం ఫర్ ఆర్టిఐ మండల కన్వీనర్ గా నియమించినట్లు ఆర్టిఐ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు చల్లపల్లి వెంకటేశ్వర్లు గౌడ్ తెలిపారు.ఆర్టిఐ మండల కన్వీనర్ రామి రెడ్డి మాట్లాడుతూ అవినీతి అక్రమాలకు తావు లేకుండా ప్రశ్నించే గొంతుకనై పని చేస్తానని, పేద ప్రజలకు న్యాయం జరిగే విధంగా సమాచార హక్కు చట్టం బ్రహ్మాస్త్రం లాగా పనిచేస్తుందన్నారు, నన్ను ఎన్నిక చేసినందుకు జిల్లా అధ్యక్షుల వారికి జిల్లా కమిటీ సభ్యుడు చింతల కుమార్ యాదవ్ జిల్లా కమిటీకి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

## బీసీ సంఘాలు తలపెట్టిన రాష్ట్ర బందుకు భారాస మద్దతు




నస్పూర్ (జనంసాక్షి): బీసీల 42శాతం రిజర్వేషన్ కోసం నేడు బీసీ సంఘాలు తలపెట్టిన బంద్‌కు సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్లు నస్పూర్ పట్టణ బిఆర్ఎస్ పార్టీ నాయకులు నస్పూర్ శ్రీరాంపూర్ ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలిపారు.ఈ కార్యక్రమంలో మాలెత్తుల రాజేంద్రపాణి,మేరుగు పవన్,వంగ తిరుపతి,బండి రమేష్, కాటం రాజు మాజీ ప్రజా ప్రతినిధు,నాయకులు,టీబీజీకెఎస్ నాయకులు,మహిళ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## సుప్రీంకోర్ట్ చీఫ్ జస్టిస్ మీద దాడి చేసిన వ్యక్తిపై కేసు నమోదు చేయాలి

### ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు దొడ్డె శంకర్



చిట్యాల, అక్టోబర్ 17 (జనంసాక్షి): సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయిపై న్యాయవాది రాకేష్ కిషోర్ పై కేసు నమోదు చేసి, అరెస్టు చేయాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు దొడ్డె శంకర్ ,సీనియర్ నాయకులు నేరెళ్ల ఓదేలు అన్నారు. ఈ మేరకు శుక్రవారం మండల కేంద్రంలోని ఎమ్మార్వో కార్యాలయంలో తాసిల్దార్ షేక్ ఇమామ్ బాబాకు వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈనెల 7న సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయిపై న్యాయవాది రాకేష్ కిషోర్ దాడి చేయడం హేయనీయమైన చర్య అని అన్నారు. బాబాసాహెబ్ అంబేద్కర్ ఆలోచనలు ,ఆశయాలు సిద్ధాంతాలతో ఆయన తీర్పులు ఇస్తున్న క్రమంలో ఆయన పై కావాలని దాడి చేయడం అంటే పార్లమెంటుపై దాడి చేసినట్టుగా భావిస్తున్నామన్నారు. లాయర్ రాకేష్ కిషోర్ ను కోర్టు నుండి శాశ్వతంగా బహిష్కరించి అతనిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి కట్కూరి మొగిలి, కొల్లూరి అశోక్ ,దూడపాక సుధాకర్, నోముల శివశంకర్ ,గడ్డం కొమురయ్య, మాదాసు స్వామి దాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఆపదలో ఆపన్న హస్తం



బెల్లంపల్లి, అక్టోబర్ 17, (జనంసాక్షి): పేద దళిత మహిళ చికిత్స కోసం ఆపన్న హస్తం అందించారు. బెల్లంపల్లి నియోజకవర్గం నెన్నెల మండల కేంద్రంలో గుండెజబ్బుతో బాధపడి కనీసం చికిత్సకు ఆసుపత్రికి వెళ్లడానికి కూడా డబ్బులు లేని దీన స్థితిలో ఉన్న దుర్గం రాజు కు ఆపన్న హస్తం అందించారు. నెన్నెల మండల కేంద్రానికి చెందిన విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు శ్రీరాంబట్ల రామ్మూర్తి కుమారుడు సాఫ్ట్ వేర్ ఇంజనీర్ శ్రీరాంబట్ల రంజిత్ కుమార్ ప్రస్తుతం బెంగళూరులో విధులు నిర్వహిస్తున్నాడు. కాగా స్వగ్రామం లో పేద మహిళ కష్టం చూసి చలించి ఆయన తరఫున అయిదు వేల రూపాయలను నెన్నెల ప్రెస్ క్లబ్ సభ్యుడు సయ్యద్ గౌసొద్దీన్ కు పంపించి బాధిత కుటుంబానికి అందజేయాలని కోరగా గౌసొద్దీన్ బాధిత కుటుంబానికి నగదు అందజేశారు. నెన్నెల పంచాయతీ కార్య దర్శి సురేష్ తనవంతుగా వెయ్యి రూపాయలను అందజేసి ఆదుకున్నారు.

## బీసీ బంద్ కు మా సంపూర్ణ మద్దతు : సమ్మయ్య



**మంగపేట అక్టోబర్ 17(జనంసాక్షి)**బీసీ రిజర్వేషన్ అమలుకై నేడు నిర్వహించే రాష్ట్ర బంద్ కు జాతీయ మాల మహానాడు సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్లు జాతీయ మాల మహానాడు రాష్ట్ర పోలిట్ బ్యూరో సభ్యుడు చిట్టిమల్ల సమ్మయ్య వెల్లడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆశాస్త్రీయ విధానాలతో రాజ్యాంగ విరుద్ధంగా ఆర్డినెన్స్ జీవో లు, బిల్లులను తయారుచేసి అవి కోర్టులలో నిలబడకపోవడంతో కాంగ్రెస్ పార్టీ ప్రత్యక్షంగా బీసీలకు అన్యాయం చేస్తుంది అని వారు మండిపడ్డారు. అలాగే కేంద్రం, రాష్ట్రలలో అధికారంలో ఉన్న రెండు జాతీయ పార్టీలు బిజెపి, కాంగ్రెస్ బీసీలను తమ రాజకీయ అవసరాల కోసం అధికారం కోసం ఉపయోగించుకుంటున్నాయని వారన్నారు. బీసీలకు రాజ్యాంగ బద్ధంగా రాజకీయ, విద్య ఉద్యోగాలల్లో 42శాతం రిజర్వేషన్ కల్పించే విధంగా పార్లమెంటులో చట్టాలు చేసి తొమ్మిదొవ షెడ్యూల్ ప్రకారం బీసీల రిజర్వేషన్ అమలుకు చట్టబద్ధత కల్పించాలి అని వారు డిమాండ్ చేశారు. 5శాతం జనాభా ఉన్న ఓసీలు 17 శాతం ఉన్న ఎస్సీలు తొమ్మిది శాతం ఉన్న ఎస్టీలకు రిజర్వేషన్లు ఉన్న 52 శాతం ఉన్న బీసీలకు 42 శాతం కోట ఉండడం ఏమాత్రం తప్పు కాదని అన్నారు. నేడు నిర్వహించే రాష్ట్ర బంద్ లో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయవలసిందిగా వారు పిలుపునిచ్చారు.

## రాష్ట్ర బీసీ బంద్ విజయవంతం చెయ్యాలి

### ముదిరాజ్ సంఘం నాయకులు



**మల్హార్,అక్టోబర్ 17(జనం సాక్షి)**బీసీ జేఏసీ పిలుపు మేరకు నిర్వహించే రాష్ట్ర బంద్ ను విజయవంతం చేయాలని జిల్లా యూత్ ఉపాధ్యక్షులు ముద్రవేణి సురేష్ ముదిరాజ్, మల్హార్ మండల ప్రధాన కార్యదర్శి చొప్పరి రాజు ముదిరాజ్ లు అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన తాడిచెర్ల పెద్దమ్మ గుడిలో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. బీసీ రిజర్వేషన్లు పెంచాలని కొన్ని సంవత్సరాల నుంచి పోరాటం చేసినందున రాష్ట్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లు పెంచుతూ జీవో విడుదల చేయడం జరిగిందని, కానీ రిజర్వేషన్ పెంపును వ్యతిరేకస్తూ రెడ్డి జాగృతికి చెందిన కొందరు నాయకులు కావాలని కక్షపురితంగా రిజర్వేషన్ల పై కోర్టులో కేసులు వేసి అడ్డుకుంటూ బిసిలను అడుగడుగునా అవమానిస్తున్నారని ఆరోపించారు. జనాభా లెక్కల ప్రకారం 5శాతం లేనివారు 60శాతం ఉన్న బీసీలను రాజకీయ పరంగా అనిచివేయాలని చూస్తున్నారని ముదిరాజ్ సంఘం నాయకులు అన్నారు. బి సి లకు 42శాతం రిజర్వేషన్ లు కల్పించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర బంద్ కు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ రాష్ట్ర బంద్ ను విజయవంతం చెయ్యాలి అని పిలుపునిచ్చారు.

## సిపిఆర్ నేర్చుకున్న ప్రతి చెయ్యి ఒక ప్రాణానికి రక్షణ

### వంగర వైద్యాధికారి డాక్టర్ రెహమాన్



**భీమదేవరపల్లి:అక్టోబర్ 17 (జనం సాక్షి)**సి.పి.ఆర్ (కార్డియో పల్మనరీ రీససిటేషన్) పద్ధతిని నేర్చుకున్న ప్రతి వ్యక్తి ఒక ప్రాణాన్ని రక్షించగలదని వంగర ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ రెహమాన్ అన్నారు .హనుమకొండ జిల్లాభీమదేవరపల్లి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం సి.పి.ఆర్ అవగాహన శిక్షణ కార్యక్ర మాన్ని డాక్టర్ రెహమాన్, డాక్టర్ రూబీనా ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ రెహమాన్ మాట్లాడుతూ అత్యవసర పరిస్థితుల్లో గుండె ఆగిన వెంటనే సి.పి.ఆర్ చేయడం ద్వారా ప్రాణాలను కాపాడవచ్చని అందరూ ఈ పద్ధతి నేర్చుకోవడం అత్యంత అవసరమని సూచించారు.తదుపరి ఎంపీడీవో వీరేశం ,సిబ్బందికి సి.పి.ఆర్ పద్ధతులను ప్రత్యక్ష ప్రదర్శనతో వివరించారు. కార్యక్రమంలో ఎంపీఓ నాగరాజు,పంచాయతీ కార్యదర్శులు,సిబ్బంది,ఏఎన్ఎంస్వరూప,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు జరిగే బీసీ బందుకు బిఆర్ఎస్ పార్టీ సంపూర్ణ మద్దతు మండల అధ్యక్షుడు సట్ల రవి గౌడ్

**టేకుమట్ల. అక్టోబర్. 17 జనంసాక్షి** టేకుమట్ల మండలంలో తేది :18/10/2025 రోజున 42% బిసి రిజర్వేషన్ కావాలని బిసి సంఘాలు ఇచ్చిన బంధుకు మద్దతుగా టేకుమట్ల మండల బిఆర్ఎస్ పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటించడం జరిగింది.రాష్ట్రంలో కాంగ్రెస్ బిసిలకి చేస్తున్న మోసాన్ని ప్రజలు గమనించాలని, బిసి రిజర్వేషన్ పై బిఆర్ఎస్ పార్టీకి చిత్తశుద్ధి ఉందన్నారు. బిసిలకు రిజర్వేషన్ ఖచ్చితంగా కావాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సట్ల రవిగౌడ్,మాజీ ఎంపీపీ రెడ్డి మల్లారెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి ఆకునూరి తిరుపతి, మండల నాయకులు అది రఘు, బందెల నరేష్, పోతన వేణి ఐలయ్య, కొంద్ర ఓదెలు,అచ్చే లచ్చయ్య, లడే నవీన్ కుమార్, అచ్చే కుమారస్వామి,%ఎం% అక్రమ్, ఆకునూరి జగన్, సారయ్య, కర్రే శంకర్, పులి రాజేందర్, సురేష్, నాగరాజు, అప్పని స్వామి, గంగయ్య, కిరణ్, మంచాల మల్లేష్,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బీసీల బంద్‌కు సకల జనులు సహకరించండి




**వరంగల్ బ్యూరో, అక్టోబర్ 17 (జనం సాక్షి)** హన్మకొండ బాలసముద్రం ప్రెస్ క్లబ్ లో వరంగల్ ఉమ్మడి జిల్లా బీసీ జేఏసీ కమిటీ ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో బీసీ జేఏసీ వరంగల్ ఉమ్మడి జిల్లా చైర్మన్ వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ మాట్లాడుతూ జనాభా లో సగ బాగానికి పైన 60% ఉన్న బీసీలకు స్థానిక సంస్థ ఎన్నికల్లో 42% రిజర్వేషన్లు కోసం జీవో నెంబర్ 9 ద్వారా ఎన్నికల నోటిఫికేషన్ ఇవ్వడంతో బీసీలు రాజకీయంగా ఎదుగుదల ను ఓర్వలేని కొంతమంది అగ్రవర్ణాల వ్యక్తులు హైకోర్టు, సుప్రీంకోర్టును ఆశ్రయించాయి, దీనితో ఎన్నికల్లో 42% రిజర్వేషన్లు పైన హైకోర్టు స్టే ఇవ్వడం ద్వారా బీసీల రాజకీయ ఎదుగుదల కు గండిపడింది. బీసీలకు 42% రిజర్వేషన్ల సాధనకై తెలంగాణా బీసీ జేఏసీ ఆధ్వర్యంలో రేపు 18న 'బంద్ ఫర్ జస్టిస్' పేరుమీద రాష్ట్ర బీసీ బంద్ కు పిలుపునివ్వడం జరిగిందన్నారు. శనివారం జరగబోయే బంద్ కు రాష్ట్రంలో ఉన్న అన్ని పార్టీలు బీజేపీ, కాంగ్రెస్, బిఆర్ఎస్, సిపిఐ, సిపిఎం, టీడీపీ, టిజిఫ్, అలాగే ప్రజా సంఘాలు ఎమ్మార్పీఎస్, మాల మహానాడు, గిరిజన సంఘాలు మరియు మావోయిస్టు అన్ని విద్యార్థి సంఘాలు బంద్ కు మద్దతు ఇచ్చినందుకు వారిందరికి కృతజ్ఞతలు తెలిపారు. జరగబోయే బంద్ కు వరంగల్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న విద్య సంస్థలు, వ్యాపార, వాణిజ్య సంస్థలు, పెట్రోల్ బంకులు, సినిమా హాల్ లు, బ్యాంకులు, చిట్ ఫండ్స్, చిరు వ్యాపారస్థులు, రవాణా కు సంబందించి ఆర్టీసీ బస్సులు, ఆటోలు బంద్ లో పాల్గొని బీసీ బంద్ కు సంపూర్ణ మద్దత్తు ఇవ్వాలని అందర్నీ కోరినారు. బంద్ కు మద్దతుగా ఉదయం 8 గంటలకు కాకతీయ యూనివర్సిటీ జంక్షన్ పూలే విగ్రహం నుండి టూ, ఫోర్ వీలర్ వెహికల్ లతో ర్యాలీ ప్రారంభమై పెట్రోల్ పంపు, హన్మకొండ చౌరస్తా, ములుగు రోడ్, పోచమ్మ మైదాన్ జంక్షన్, వెంకట్రాం టాకీస్, వరంగల్ రైల్వే స్టేషన్, పోస్ట్ ఆఫీస్, జేపీయన్ రోడ్, పోచమ్మ మైదాన్ నుండి ఎంజీఎం సెంటర్, హన్మకొండ చౌరస్తా, నక్కలగుట్ట సెంటర్ నుండి నేరుగా కాజీపేట రైల్వే స్టేషన్ వరకు ర్యాలీ కొనసాగుతుంది అని అన్నారు. ఈ ర్యాలీకి మద్దతుగా అన్ని రాజకీయ పార్టీల నాయకులు, అన్ని ప్రజాసంఘాల నాయకులు, అన్ని కుల సంఘాల నాయకులు అన్ని విద్యార్థి సంఘం నాయకులు, బీసీ మేధావులు,మహిళా సంఘాల నాయకులు పాల్గొంటున్నారని వడ్లకొండ వేణుగోపాల్ రోడ్ తెలిపారు. కార్యక్రమంలో బీసీ జేఏసీ వరంగల్ ఉమ్మడి జిల్లా వర్కింగ్ చైర్మన్ దొడ్డపల్లి రఘుపతి, వైస్ చైర్మన్, దాడి మల్లయ్య యాదవ్, బోనగాని యాదగిరి గౌడ్, వైద్యం రాజగోపాల్, తమ్మల శోభరాణి, కోఆర్డినేటర్ తంగళ్లపెల్లి రమేష్, అరేగంటి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## భద్రతా ప్రమాణాలు పాటిస్తూ బాణసంచా వ్యాపారం నిర్వహించుకోవాలి

### వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్



**వరంగల్ బ్యూరో, అక్టోబర్ 17 (జనం సాక్షి)**

భద్రతా ప్రమాణాలను పాటిస్తూ బాణసంచా విక్రయాలు చేయాలని వరంగల్ పోలీస్ కమిషనర్ విక్రయదారులకు సూచించారు. దీపావళి పండుగ సమీపిస్తున్న వేళ కమిషనరేట్ పరిధిలోని బాణా సంచా విక్రయదారులతో వరంగల్ పోలీస్ కమిషనర్ కమిషనరేట్ కార్యాలయములో ప్రత్యేక స మావేశాన్ని నిర్వహించారు. అగ్నిపాపక, పోలీస్ అధికారులు పాల్గోన్న ఈ సమావేశంలో పోలీస్ కమిషనర్ మాట్లాడూతూ బాణాసంచా విక్రయాలు చేసేవారు తప్పనిసరిగా అనుమతులు తీసుకోవాల్సి వుంటుందని. అనుమతుల కోసం వ్యాపాస్తులు ముందుగా త ప్పనిసరిగా అగ్నిమాపక విభాగం అధికారుల నుండి ఎన్.ఓ.సి పోందాల్సి వుంటుందని. అలాగే వ్యాపారస్తులు స్థల యజమాని నుండి అనుమతి పత్రాన్ని పోందాలని, ప్రభుత్వ స్థలాల్లో అయితే సంబంధిత ప్రభుత్వ అధికారుల అనుమతి కావాలని, పక్కా భవన వాల్లో వ్యాపారం నిర్వహించుకోనేవారు ముందుగా భవన ఇరుపక్కల ఇంటి యజమానుల అనుమతితో పాటు, భవన బ్లూ ప్రింట్ ఎనిమిది వందల రూపాయల ప్రభుత్వ బ్యాంక్ చాలాను దరఖాస్తు చేసుకోవాల్సి వుంటుందని. ముఖ్యంగా విక్రయదారులు తప్పని సరిగా విక్రయాలు జరిపే ప్రదేశంలో అగ్ని ప్రమాదాన్ని నివారణకై వినియోగించే ఇసుక, నీరు, ఇతర అగ్ని ప్రమాద నిరోధక సాధనాలు అందుబాటులో వుంచుకోవాలని, వీలైనంత వరకు వ్యాపారస్తులు తమ వ్యాపారాన్ని ఇరుకు ప్రదేశాల్లో కాకుండా, విశాలమైన ప్రదేశాల్లో నిర్వహించుకోవాలని. గత అనుభవనాలను దృష్టిలో వుంచుకోని వ్యాపారస్తులు అప్రమత్తంగా వుండటమే పోలీ సుల ప్రధాన లక్ష్యమని పోలీస్ కమిషనర్ తెలిపారు. ప్రధానంగా ఏలాంటి అనుమతు లేకుండా బాణా సంచా వ్యాపారం చేసే వా రిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోబడుతాయని. అనుమతులు లేకుండా వ్యాపారం నిర్వహించే వారిని కట్టడి చేసేందుకు టాస్క్ ఫోర్స్ పోలీస్ ప్రత్యేక తనీఖీ నిర్వహిస్తారని. ఎవరైన అనుమతులు లేకుండా బానాసంచా వ్యాపారం నిర్వహిస్తే పోలీసులకు స మాచారం ఇవ్వండని పోలీస్ కమిషనర్ తెలిపారు. ముఖ్యంగా ప్రజలు సైతం దీపావళి పండుగను జరుపుకునే సమయంలో అప్ర మత్తంగా వుండాలని. ముఖ్యంగా బాణాసంచా కాల్చే సమయంలో తగు జాగ్రత్తలు పాటించాలని, చిన్నారులు బాణసంచా కాల్చే సమయంలో పెద్దలు పిల్లల వద్ద వుండాలని తగు జాత్రలు పాటిస్తూ అనందోత్సల నడుమ దీపావళీ పండుగను జరుపుకుందామని వరంగల్ పోలీస్ కమిషనర్ ప్రజలకు సూచించారు.ఈ సమావేశం లో డీసీపీలు షేక్ అంకిత్ కుమార్, రాజమహేంద్ర నాయక్, , జిల్లా అగ్నిమాపక అధికారులు సుదర్శన్ రెడ్డి, రేమాండ్ బాబు,శ్రీధర్ రెడ్డి, అదనపు డీసీపీ రవి, ఈ, ఎస్పీ శుభంతో పాటు ఏసీపీ జితేందర్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, నర్సింహారావులు, ఇన్స్ స్పెక్టర్లు, వ్యాపారస్తులు పాల్గొన్నారు

## సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి పై దాడి హేయమైన చర్య

**మల్హార్,అక్టోబర్17(జనంసాక్షి)**సుప్రీం కోర్టు ప్రధాన న్యా యమూర్తి జస్టిస్ గవాయి పైన జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తూ మల్హార్ రావు మండల తహసీల్దార్ కార్యాలయం ముందు ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి తాంద్ర దినేష్ మాదిగ ఆధ్వర్యంలో నల్ల జెండాలతో నిరసన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాస్ కు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా తాంద్ర దినేష్ మాదిగ మాట్లాడుతూ దేశఅత్యున్నత న్యాయస్థానమైన సుప్రీం కోర్టులో ముఖ్యంగా ప్రధాన న్యాయమూర్తి గవాయి పై దాడి జరగడం అవమానకరమని అన్నారు. దాడికి పాల్పడిన వారిని, అలాగే దాడి వెనుక ఉన్న ప్రేరేపకులను వెంటనే అరెస్టు చేసి చట్టబద్ధంగా కఠినమైన శిక్షలు విధించాలని ఆయన డిమాండ్ చేశారు.వారు మాట్లాడుతూదళితులపై జరుగుతున్న దాడులు తీవ్రంగాఖండించారు. ఇలాంటి దాడులు సమాజంలో తప్పుడు సంకేతాలు పంపుతాయి అని



పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎంఎస్ఎఫ్ మండల అధ్యక్షులు ఇందారపు సిద్దు మాదిగ, అరుణ్, చరణ్, ఆది, రోజన్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# తల్లి ఆరోగ్యమే బిడ్డకు శ్రీరామ రక్ష

## సుప్రీంకోర్టు జడ్జిపై దాడిని ఖండించాలి



**బెల్లంపల్లి, అక్టోబర్ 17, (జనంసాక్షి):** సుప్రీం కోర్టు జడ్జిపై దాడిని దేశం మొత్తం ఖండించాలని ఎంఆర్పిఎస్ నాయకులు కోరారు. శుక్రవారం ఎంఆర్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ ఆదేశానుసారం నాతరి శివకృష్ణ ఆధ్వర్యంలో బెల్లంపల్లి నియోజకవర్గం నెన్నెల మండల కేంద్రంలో తహసీల్దార్ శ్రీనివాస్ కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈసందర్భంగా ఎంఆర్పిఎస్ నాయకులు మాట్లాడుతూ సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ గవాయ్ పై దాడి చెయ్యడానికి సనాతనం అనడం దివాళాకోరు రాజకీయమని అన్నారు. దాడికి సిద్దపడ్డ నిందితుణ్ణి నాన్ బెయిలబుల్ సెక్షన్ కింద అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. సనాతన ధర్మం పేరిట హింసను ప్రోత్సహిస్తే సనాతన ధర్మం కూడా ఒప్పుకోదని అన్నారు. సనాతన ధర్మం పేరుతో రాజకీయాలు చేస్తే ప్రజలు ఒప్పుకుంటారని భావిస్తే అది తప్పుడు ఉద్దేశ్యమని సనాతన ధర్మం పేరిట దాడులు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. మరోసారి ఇలాంటి దాడులు జరగకుండా ప్రభుత్వం కఠినమైనా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. ఇది న్యాయమూర్తిపై జరిగిన దాడి కాదని, రాజ్యాంగంపై, బావవ్యక్తికరణపై జరిగిన దాడి అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్పిఎస్ నాయకులు లింగంపల్లి రాజేష్, పొన్నాల జనార్ధన్, లింగంపల్లి తిరుపతి, లింగంపల్లి అంకులు, లింగంపల్లి సంతోష్, పొన్నాల వెంకట స్వామి, పొన్నాల కమలాకర్ పాల్గొన్నారు.

## డీసీసీ అధ్యక్ష పదవికి నాతరి స్వామి నామినేషన్



**బెల్లంపల్లి, అక్టోబర్ 17, (జనంసాక్షి):** బెల్లంపల్లి పట్టణం ఆర్పీ గార్డెన్ లో శుక్రవారం బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ నాయకత్వంలో ఏఐసీసీ పరిశీలకులు నరేష్ తన బృందంతో మంచిర్యాల జిల్లా డీసీసీ అధ్యక్ష పదవి కోసం దరఖాస్తులు స్వీకరించారు. టీపీసీసీ ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్ నాతరి స్వామి డీసీసీ అధ్యక్ష పదవి కోసం నామినేషన్ దాఖలు చేశారు. డీసీసీ అధ్యక్ష పదవికి నామినేషన్ వేసిన నాతరి స్వామిని నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అభినందించారు.

## బీసీ బందుకు బీసీ ఆజాది ఫెడరేషన్ మద్దతు

- జిల్లా అధ్యక్షులు క్యాతం మహేందర్



**భూపాలపల్లి, అక్టోబర్ 17 (జనంసాక్షి):** అక్టోబర్ 18 బీసీ బందుకు మద్దతుగా బీసీ ఆజాద్ ఫెడరేషన్ మద్దతు తెలుపుతూ బీసీ ఆజాద్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు క్యాతం మహేందర్ మాట్లాడుతూ.. బిసి జేఏసీలో భాగంగా పాల్గొని 42 శాతం రిజర్వేషన్ కల్పించడంలో ప్రభుత్వా విఫలము అయినందున ఈ బీసీ బందుకు పిలుపునిచ్చాం. బీసీలకు రిజర్వేషన్ అన్ని పార్టీల అగ్రకులాల అగ్రనాయకత్వం బీసీలపై చూపిస్తున్న కపట ప్రేమపై తస్మాత్ జాగ్రత్తగా ఉండాలని ఎప్పటికప్పుడు వారు తీసుకుంటున్న వ్యతిరేక కార్యక్రమాలను తిప్పికొడుతూ బీసీలకు మేమెంతో మనకంత రిజర్వేషన్ సాధించాలి. పార్టీలకు అతీతంగా బీసీలందరూ గ్రామస్థాయి నుంచి ఏకమై బీసీలకు రిజర్వేషన్ ఆవశ్యకత వివరిస్తూ ఉద్యమాన్ని బలవృతం చేయాలని బీసీల వారి పిల్లల విద్యా ఉద్యోగ ఆర్థిక రాజకీయ రంగాలలో నష్టపోతున్న విధానాన్ని వివరించి గ్రామ గ్రామాన చైతన్యం తీసుకు రావాలని తమ పిల్లల భవిష్యత్తు కోసం నిస్వార్ధంగా పని చేయాలని తెలంగాణ ఉద్యమం కంటే ఎక్కువ స్థాయిలో ఈ ఉద్యమం తీవ్రత ఉం దాలని అగ్రవర్ణాల మెడలు వంచి బీసీలకు రాజ్యాధికారం సాధించాలని ఉద్దేశంతో ఏర్పడిన బీసీ జేఏసీకి పూర్తి మద్దతు తెలుపుతూ బీసీ ఆజాద్ ఫెడరేషన్ రానున్న రోజుల్లో కీలకపాత్ర పోషిస్తుందని అన్నారు.

### భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ



**భూపాలపల్లి, అక్టోబర్ 17 (జనంసాక్షి):** ఐడిఓసి కార్యాలయంలో మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన పోషణ మాస ముగింపు ఉత్సవాలలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ, పోషణ మాసంలో రాష్ట్ర స్థాయిలో మన జిల్లాకు 4వ స్థానం లభించడం పట్ల మహిళా , శిశు సంక్షేమ శాఖ సిబ్బందిని అభినందించారు. చిన్నారులు వ్యాధుల బారిన పడకుండా, ఆరోగ్యవంతంగా తీర్చిదిద్దే బాధ్యత అంగన్వాడి సిబ్బందిపై ఉందని తెలిపారు. తల్లి, బిడ్డ ఆరోగ్య పరిరక్షణపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని సూచించారు. ఇళ్లలో సహజసిద్ధంగా లభించే మునగ, కరివేపాకు వంటి ఆకు కూరలను ఆహారంలో చేర్చుకోవాలని, ఇవి శరీరానికి పుష్టి, శక్తిని అందిస్తాయని చెప్పారు. తల్లి పాలు బిడ్డ ఆరోగ్యానికి అత్యంత శ్రేయస్కరమని, ఆహార అలవాట్లపై మహిళల్లో చైతన్యం పెంపొందించాలని సూచించారు. గర్భిణీలు ఆరోగ్యవంతంగా ఉండేందుకు తగిన ఆహారం, పోషకాహారం గురించి విస్తృత ప్రచారం చేయాలని అన్నారు. సంక్షేమ కార్యక్రమాల్లో భూపాలపల్లి జిల్లాను ప్రథమ స్థానంలో నిలిపేందుకు అందరూ సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం పాఠశాలలు, అంగన్వాడి కేంద్రాలు, వసతి గృహాల్లో అవసరమైన సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే తెలిపారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ చిన్నారులు, గర్భిణీలు, బాలింతలకు పౌష్టికాహారం అందించేందుకు నెల రోజుల పాటు నిర్వహించిన పోషణ మాసోత్సవాలను విజయవంతంగా నిర్వహించారని తెలిపారు. పోషణ లోపం ఉన్న చిన్నారులను గుర్తించి, వారిని పరిపూర్ణ ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ఇలాంటి పిల్లల ఆరోగ్య పరిరక్షణపై అంగన్ వాడి సిబ్బంది ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. పిల్లల ఎత్తు, బరువును ఎప్పటికప్పుడు పరిశీలించి ఆన్లైన్లో నమోదు చేయాలని ఆదేశించారు. ఆరోగ్యవంతమైన సమాజం కోసం అందరూ సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ క్రమంలో చిన్నారులకు బాలామృతం, న్యూట్రిషన్ సప్లిమెంట్లు అందించడంలో నిర్లక్ష్యం లేకుండా చూడాలని సూచించారు. అంగన్ వాడి కేంద్రాలు పిల్లల అభివృద్ధి కేంద్రాలుగా, ప్రీ స్కూల్ల తరహాలో ఉండేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. నెల రోజుల పాటు షెడ్యూల్ ప్రకారం వివిధ కార్యక్రమాలు నిర్వహించిన అంగన్ వాడి సిబ్బందిని అభినందించారు. అంగన్ వాడి సేవల్లో భూపాలపల్లి జిల్లాను రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలపాలని ఆకాంక్షించారు. అనంతరం గర్భిణీలకు సీమంతం, చిన్నారులకు అక్షరాభ్యాసం, అన్నప్రాసన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, ట్రైని డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి, సంక్షేమ అధికారి మల్లీశ్వరి, వైద్యాధికారి డాక్టర్ మధుసూదన్, డిఈఓ రాజేందర్, మెప్మా పీడీ రాజేశ్వరి పాల్గొన్నారు.

## బీసీ హాస్టల్ ఆకస్మికంగా తనిఖీలు చేసిన జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



**నర్సంపేట అక్టోబర్ 18 (జనంసాక్షి):** నర్సంపేట బిసి బాలుర వసతి గృహాన్ని ఆకస్మికంగా సందర్శించి న. జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద. మంగళవారం తనిఖీ చేశారు. వసతి గృహానికి సంబంధించిన విద్యార్థులు, స్టాఫ్ వివరాలను పలు రికార్డులు, వంటగది, మరుగుదొడ్లను, పరిసర ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. వసతి గృహం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం కామన్ డైట్ మెనూను పకడ్బందీగా అమలు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. పిల్లలకు అందించే ఆహార పదార్థాల నాణ్యతను రెగ్యులర్ గా చెక్ చేసుకోవాలన్నారు.విద్యార్థులకు మెనూపకా రంగా రుచికరమైన నాణ్యమైన వేడి భోజనం అందించాలని అన్నారు. భోజన నాణ్యతను పరిశీలించి విద్యార్థులతో కలిసి కలెక్టర్ రాత్రి భోజనం చేశారు. విద్యార్థులకు ఏమైనా సమస్యలు ఉంటే ఏర్పాటుచేసిన కంప్లైంట్ బాక్స్ లో రాసి వేయాలని అన్నారు. విద్యార్థులు హాస్టల్ కు వచ్చి వెళ్ళేటప్పుడు బాధ్యత గా కేర్ టేకర్ వెంట ఉండాలని అన్నారు. చదువులో వెనుకబడ్డ విద్యార్థులపై వసతి గృహ సంక్షేమ అధికారి ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. ఈ సంవత్సరం ప్రభుత్వ బిసి వసతి గృహంలో మెరుగైన ఫలితాలు రావాలని అందుకు విద్యార్థులు కూడా కృషి పట్టుదలతో చదివి జిల్లా లోనే వసతి గృహ విద్యార్థులు ముందంజలో ఉంచాలని అన్నారు. 100% మెరుగైన ఫలితాలు సాధించాలని అన్నారు. చదువులో విద్యార్థుల సామర్థ్యం తెలుసుకునేందుకు పలు ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టారు పదవ తరగతి విద్యార్థులను సబ్జెక్టు వ్యాధిగా ప్రశ్నలు అడిగారు. విద్యార్థులు విషయ పరిజ్ఞానంలో ముందుండాలని సూచించారు. చదువులో వెనుకబడ్డ ప్రతి విద్యార్థిపై వసతి గృహ సంక్షేమ అధికారులు తన సొంత బిడ్డల వల్లే భావించి ప్రత్యేక శ్రద్ధ వహించి మెరుగైన ఫలితాలు వచ్చేందుకు కృషి చేయాలని అన్నారు. వసతి గృహ ఆవరణ పరిసరాలు ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని వసతి గృహ సిబ్బంది సమయపాలన పాటిస్తూ విధులు నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన సంక్షేమ అధికారి పుష్పలత. వసతి గృహ సంక్షేమ అధికారి, నాలుగో తరగతి సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నేటి బీసీల బందుకు బిఆర్ఎస్ పార్టీ

### ఆధ్వర్యంలో సంపూర్ణ మద్దతు

### బిఆర్ఎస్ పలిమెల మండల పార్టీ అధ్యక్షుడు



**మహదేవపూర్:అక్టోబర్ 17(జనంసాక్షి):** బీసీ కుల సంఘాల జేఏసీ రాష్ట్ర కమి టీ ఐక్యవేదిక పిలుపు మేరకు శనివారం రోజున మహదేవపూర్ .పలిమెల మండలంలో నిర్వహించబోతున్న బీసీల బందుకు సంపూర్ణ మద్దతు ఉంటుందని పలిమెల మండలం బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు జవ్వాజి తిరుపతి తమ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. కాంగ్రెస్ పార్టీ అమలుకు అని హామీలతో బీసీలను అడుగడుగునా వంచించి మోసం చేస్తు ందని ఎట్టి పరిస్థితుల్లోనైనా 42. శాతం ఇవ్వకుంటే కోరుకునే ప్రసక్తి లేదని ఆయన అన్నారు. బీసీలబందుకు మండలాలలోని వ్యాపారస్తులు. విద్యా సంస్థలు. ఉద్యోగులు. స్వచ్ఛందంగా బందులో పాల్గొని మద్దతు తెలపాలని ఆయన కోరారు. అదేవిధంగా ఇప్పటికైనా బీసీలు తమ హక్కుల కోసం గల్లీ నుండి ఢిల్లీ దాకా పార్టీలకతీతంగా సంఘాలకతీతంగా కలిసికట్టుగా పోరాటా లు చేయాలని అందుకు మండల స్థాయిలో మేము మీకు మద్దతుగా ఉంటా మని రాష్ట్రస్థాయిలో బిటిఆర్ఎస్ పార్టీ ఆది నాయకత్వం బీసీలకు అండగా ఉంటుందని ఈ సందర్భంగా తెలియజేశారు.

## పెండింగ్‌లో ఉన్న ఇందిరమ్మ బిల్లులు

### తక్షణమే విడుదల చేయాలి

### బహుజన సంక్షేమ సంఘం డిమాండ్



**శాయంపేట ,అక్టోబర్ 17 (జనంసాక్షి):** శాయంపేట మండలంలో ని అన్ని గ్రామాలలో ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకుంటున్న లబ్ధిదా రులకు తక్షణమే బిల్లులు విడుదల చేయాలని బహుజన సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో స్థానిక ఎంపీడీవో ఫణి చంద్రకు వినతిపత్రం ద్వారా తెలియజే యడం జరిగిందని తెలిపారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా ఇల్లు నిర్మించుకుంటున్న లబ్ధిదారులకు ఇంటి నిర్మాణ బిల్లులు అందక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు కావున ఇందిరమ్మ గృహ నిర్మాణ లబ్ధిదారులకు తక్షణమే బిల్లులు అందించి లబ్ధిదారులను ఆర్థిక ఇబ్బందుల నుండి ఆదుకోవాలని బహుజన సంక్షేమ సంఘం డిమాండ్ చేయడం జరి గిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బహుజన సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు మొగ్గం సుమన్ , హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షులు మారపెల్లి విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాద భీమా జీవితానికి ధీమా



**బెల్లంపల్లి, అక్టోబర్ 17, (జనంసాక్షి):** తపాల ప్రమాద భీమా జీవితానికి ధీమా అని ఆవడం బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం ఆయన బెల్లంపల్లి నియోజకవర్గం నెన్నెల మండలం గంగారాం గ్రామంలో తపాల ప్రమాద భీమా పాలసీలపై అవగాహనా కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 745 రూపాయల ప్రమాద భీమా పాలసీకి 15 లక్షలు, 545 ప్రమాద భీమా పాలసీకి 10 లక్షల భీమా అందుతుందని వివరించారు. పాలసీదారుడు అకాల మృత్యువాత పడితే బాధిత కుటుంబానికి భీమా పరిహారం అందిస్తామని వివరించారు. గ్రామంలో 80 మంది చైతన్యవంతులై భీమా పాలసీలను నమోదు చేసుకున్నారు. ఈకార్యక్రమంలో గ్రామ పెద్దలు శ్రీరాముల దేవేందర్, గుమాస ఏసు, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## పక్షులకు గూడు నిర్మించిన పాఠశాల విద్యార్థులు



**దస్తురాబాద్, అక్టోబర్ 17 (జనంసాక్షి):** మండల కేంద్రంలోని రేవోజిపేట్ ప్రాథమిక పాఠశాలలో ఆరవ తరగతి చదువతున్న విద్యార్థులు శుక్రవారం పక్షుల కొరకు గూళ్ళు నిర్మించి చెట్లకు ఏర్పాటు చేయడం జరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మహేష్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఆరవ తరగతి సామాన్య శాస్త్రం పక్షులు నివాసాలు అనే పాఠ్యాంశం ఆధారంగా విద్యార్థులతో ఇలా చేపించడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ విదంగా చేయడం వల్ల విద్యార్థుల ఆలోచన శైలి మెరుగు పడుతుందని ఆయన అన్నారు. ముఖ్య అతిధి గా మండల విద్యాధికారి గంగాధర్ పాల్గొని విద్యార్థులు తయారు చేసిన పక్షుల గూడు ని చూసి విద్యార్థులను అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు వెంకట్, నారాయణ,శోభన్ మంజుల, గంగాజల, పాల్గొన్నారు.

## తహశీల్దార్‌కు ఎంఆర్పీఎస్ నాయకుల వినతి పత్రం

**దస్తురాబాద్, అక్టోబర్ 17 (జనంసాక్షి):** మండల కేంద్రంలో శుక్రవారం ఎంఆర్పీఎస్ నాయకులు తహసీల్దార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ బిఆర్ గవాయ్ మీద దాడి చేసిన వ్యక్తిపై కేసు నమోదు చేసి వెంటనే అరెస్ట్ చేయాలని కోరారు. దాడి వెనుక ఉన్న శక్తులను గుర్తించి వారికి కూడా శిక్ష పడేలా చేయాలని కోరారు. ఇలాంటి సంఘటనలు మళ్ళీ పునరావృతం కాకుండా తగు చర్యలు తీసుకునేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని కోరారు. చీఫ్ జస్టిస్ మీద జరిగిన దాడి అనాగరికమైంది అని ఈ దాడి ప్రజాస్వామిక స్ఫూర్తి, రాజ్యాంగం మీద జరిగిన దాడిగానే ఉన్నదని వారు అన్నారు. ఈ దాడి సమస్త భారతీయులను దిగ్భ్రాంతికి గురి చేసిందని వారు అన్నారు. దళిత, పీడిత వర్గాల ప్రజలను తీవ్ర మనోవేదనకు గురి చేసిందని అన్నారు. ఈ డిమాండ్లను తక్షణమే పరిగణలోకి తీసుకొని తగిన చర్యలు తీసుకోవాలని తమరి ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరుతున్నాం అని అన్నారు. ఈ కార్యక్రమం లో మండల ఎంఆర్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.



# మధుకర్ హంతకులను కాంగ్రెస్ నుండి బహిష్కరించాలి

- బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కొయ్యల ఏమాజి డిమాండ్




**బెల్లంపల్లి, అక్టోబర్ 17, (జనంసాక్షి):** వేమనపల్లి మండల బీజేపీ అధ్యక్షుడు ఏట మధుకర్ ఆత్మహత్యకు కారకులైనా మాజీ జడ్పీటిసి రుద్రభట్ల సంతోష్ కుమార్ తో పాటు ఇతర కాంగ్రెస్ నాయకులను కాంగ్రెస్ పార్టీ నుండి బహిష్కరించాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొయ్యల ఏమాజి డిమాండ్ చేశారు. శుక్రవారం బెల్లంపల్లిలోని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. మధుకర్ కుటుంబ సభ్యులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని, ప్రభుత్వం నుండి 25 లక్షల రూపాయలు నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. స్థానిక ఎమ్మెల్యే గడ్డం వినోద్ హంతకులకు తన ఫామ్ హౌస్ లో దాచి పెట్టి రక్షణ కల్పిస్తున్నారని తీవ్రంగా విమర్శించారు. స్థానిక ఎమ్మెల్యే అయి ఉండి బాధితులను పరామర్శించకపోవడం శోచనీయం అన్నారు. ఏట మధుకర్ చనిపోయి ఎనిమిది రోజులైనా నిందితులను పట్టుకోవడంలో పోలీసులు పూర్తిగా విఫలం అయ్యారని అన్నారు. పోలీసులు రాజకీయ ఒత్తిళ్ల వల్ల కేసును నీరుగార్చే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. ఆత్మహత్యకు కారకులైన ఎస్ఐ కోటేశ్వర్ ను కాపాడడానికి పోలీసులు కంప్లైంట్ కూడా తీసుకోలేదన్నారు. పోలీసులు వెంటనే నిందితులను అరెస్ట్ చేయాలని, లేకుంటే కమిషనర్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో బిజెపి మాజీ జిల్లా ఉపాధ్యక్షులు పులగం తిరుపతి, సీనియర్ నాయకులు గోవర్ధన్, జిల్లా కౌన్సిల్ సభ్యులు, శ్రవణ్ కుమార్, ఎస్సీ మోర్చా జిల్లా కార్యదర్శి కల్లేపల్లి నవీన్ కుమార్, ఎస్సీ మోరచ జిల్లా కార్యవర్గ సభ్యులు నర్సింగ్, బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి అరవింద్ పాల్గొన్నారు.

# కోటగుళ్లను సందర్శించిన తెలంగాణ రాష్ట్ర పురావస్తు శాఖ డైరెక్టర్ అర్జున్ రావు, ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

**గణపురం ,అక్టోబర్ 17 (జనంసాక్షి):** కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్లను తెలంగాణ రాష్ట్ర పురావస్తు శాఖ డైరెక్టర్ అర్జున్ రావు శుక్రవారం రోజున భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు తో కలిసి సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కోటగుళ్ల శిల్పకళ సంపదన గురించి మరియు కాకతీయుల పాలన వైభవాన్ని గురించి పురావస్తు శాఖ డైరెక్టర్ కు వివరించడంతోపాటు ఆలయ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం తరఫున నివేదికను కేంద్ర పురావస్తు శాఖ మంత్రులకు అందించడం జరిగిందని అదేవిధంగా అభివృద్ధికి కావలసిన నిధుల విషయమై సమగ్రమైన నివేదికను తయారు చేయాలని ఎమ్మెల్యే పురావస్తు శాఖ అధికారులను కోరారు. కోటగుళ్ల ఆలయ తో పాటు రెడ్డి గుడి ఆలయ అభివృద్ధికి కూడా నివేదిక అందించాలని కోరారు. కోటగుళ్ల ఆలయ పరిసరాలను పరిశీలించిన అనంతరం పురావస్తు శాఖ డైరెక్టర్ అర్జున్ రావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నన్ను పురావస్తు శాఖ రాష్ట్ర సంచాలకులుగా నియమించిన వెంటనే ఉమ్మడి వరంగల్ జిల్లాలో గల పురావస్తు ఆలయాలను సందర్శించడం జరిగిందని అందులో భాగంగానే ఎమ్మెల్యే కోరడంతో ఘనపురం మండలం కేంద్రంలో ఉన్నటువంటి



కాకతీయులు నిర్మించిన కోటగుళ్లను రెడ్డి గుడి నీ సందర్శించడం జరిగిందని ఈ ఆలయాల అభివృద్ధికి పూర్తిస్థాయి సమగ్రమైన నివేదికను సిద్ధం చేసి రాష్ట్ర ప్రభుత్వానికి అందించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పురావస్తు అధికారులతో పాటు స్థానిక గ్రామస్తులు పాల్గొన్నారు.

# బిసిల బందుకు సంపూర్ణ మద్దతు

- సామాజిక న్యాయ వేదిక రాష్ట్ర ప్రధాన సలహా దారులు కొమ్మినేని భూపాల్ రావు



**వరంగల్ ఎంజీఎం, అక్టోబర్ 17(జనంసాక్షి):** దళిత బహుజన వర్గాలు దేశం కోసం పోరాటాలు ప్రాణ త్యాగాలు చేసి స్వాతంత్ర్యం సాధించుకున్నాం మరియు తెలంగాణ రాష్ట్రం కోసం ప్రాణాలు త్యాగం చేసి స్వరాష్ట్రం సాధించుకున్నాం బిసి లు, ఎస్సీ, ఎస్టీ లు చేసిన త్యాగాలు అగ్రకుల ప్రభుత్వాలకు స్వర్ణయుగం గా మారాయి త్యాగాలు బహుజనులది బోగాలు అగ్రకులాలవి ఇంకా వీరి మోసాలను ఎంతకాలం బరిస్తాం అందుకే బిసి జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్ల కోసం పోరాడుదాం మనమెంత మంది మో మన కంత వాటా కోసం ప్రతి దళిత బహుజనులు నడుంబిగించి పోరాటం చేయాలి. బిసి లు ఇస్తున్న రేపటి బందు పిలుపునకు బిసి, ఎస్సీ, ఎస్టీ వర్గాలు ఐకమత్యంగా సంపూర్ణ మద్దతు తెలుపాలని సామాజిక న్యాయ వేదిక రాష్ట్ర ప్రధాన సలహాదారులు కొమ్మినేని భూపాల్ రావుపటేల్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సామల సుధాకర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ యాసం శెట్టి రాజేందర్, మహ్మద్ తౌశిక్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## పదవి విరమణ పొందుతున్న అధికారికి సన్మానం

**శ్రీరాంపూర్ (జనంసాక్షి):** ఏరియా సందర్శనకు వచ్చిన సింగరేణి మానవ వనరుల జిఎం వెంకటరమణా రెడ్డి అక్టోబర్ 31వ తేదీన పదవీ విరమణ పొందుతున్న సందర్భంగా ఏరియా సింగరేణి జిఎం శ్రీనివాస్ తన కార్యాలయ అధికారులతో కలిసి శుక్రవారం ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఏరియా జిఎం మాట్లాడుతూ సింగరేణి సంస్థలో మానవ వనరుల అభివృద్ధికి వెంకటరమణా రెడ్డి కృషి చేశారని,సింగరేణి సంస్థలో వివిధ హోదాలలో పనిచేసి సంస్థ పురోగతికి కృషి చేశారని,సంస్థలో పనిచేస్తున్న ఫ్రంట్ లైన్ సూపర్వైజర్లకు ఉద్యోగులకు శిక్షణ తరగతులను ఏర్పటు చేసి నూతన సాంకేతిక విధానాన్ని శిక్షణ తరగతులలో నేర్పించి రక్షణతో కూడిన ఉత్పత్తి,ఉత్పాదకత సాధించడానికి తమ వంతు పాత్ర పోషించారని కొనియాడారు.పదవి విరమణ అనంతరం వారి శేష జీవితం ఆయురారోగ్య అష్టైశ్వర్యాలతో తులతూగాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జిఎం సత్యనారాయణ,ఏజిఎం ఫైనాన్స్ బీభత్సా,ఏరియా ఇంజనీర్ రమణా రావు,డీజిఎం పర్సనల్ ఎస్ అనిల్ కుమార్,ఎస్టేట్స్ అధికారి వరలక్ష్మి, క్వాలిటీ అధికారి వెంకటేశ్వర రెడ్డి,ఎస్ఇ పర్చేజ్ చంద్రశేఖర్, ఎన్విరాన్మెంట్ అధికారి హనుమాన్ గౌడ్,లా అధికారి ప్రబంధిత తదితరులు పాల్గొన్నారు.



# ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సేవలు మెరుగ్గా ఉండాలి

- హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్
- హన్మకొండ వేలేరు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, పీచరలోని సబ్ సెంటర్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్



**ఆత్మకూరు, అక్టోబర్ 17 (జనంసాక్షి):** హనుమకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉంటూ మెరుగైన వైద్య సేవలను అందించాలని హన్మకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ వేలారులోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు, సిబ్బందిని ఆదేశించారు. శుక్రవారం హనుమకొండ జిల్లా వేలేరు మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం( పీహెచ్‌సీ) పీచర లోని ఆరోగ్య కేంద్రం సబ్ సెంటర్ ను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా వేలేరులోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యులు, సిబ్బందితో మాట్లాడారు. వైద్యులు సిబ్బంది ఎంతమంది ఉన్నారనే వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య కేంద్రంలోని ఫార్మసీ గదిని తనిఖీ చేసి మందుల నిల్వలను పరిశీలించారు. మందులు సరిపోను నిల్వ ఉన్నాయా, ఎలా ఇండెంట్ చేస్తున్నారు, బీపీ, షుగర్, ఐరన్ పోలిక్ మాత్రలు ఇస్తున్నారా అని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య కేంద్రానికి ప్రతిరోజు ఎంతమంది వైద్య సేవల నిమిత్తం వస్తున్నారని, ఓపీతోపాటు ప్రతిరోజు ఎన్ని టెస్టులు చేస్తున్నారని కలెక్టర్ ఆరా తీశారు. బిపి, షుగర్ నిర్ధారణ పరీక్షలు ప్రతిరోజు ఎంతమందికి చేస్తుంటారని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఫార్మసీ, ఓపీ, అటెండెన్స్ రిజిస్టర్ లను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న వైద్యులు, సిబ్బంది పనితీరు బాగుండాలని అన్నారు. ఫార్మసీలో సరిపోను మందుల నిల్వలను ఉంచాలన్నారు. అదేవిధంగా పీచరలోని సబ్ సెంటర్ ను తనిఖీ చేసి సిబ్బంది వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది అక్కడ లేకపోవడంతో కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. దీనిపై వివరణ ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా వేలేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ మేఘన, స్థానిక తహసీల్దార్ కోమి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## విద్యుత్ ప్రమాదాల నివారణకు ప్రత్యేక ప్రణాళిక

- టీజీఎన్పిడిసిఎల్ డిఈ ఎలిశెట్టి రాంబాబు



**స్టేషన్ ఘన్పూర్, అక్టోబర్ 17 (జనంసాక్షి) :** విద్యుత్ ప్రమాదాల నివారణకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికతో ముందుకు వెళ్తున్నామని అందుకు సిబ్బందిని అప్రమత్తం చేశామని టీజీఎన్పిడిసిఎల్ డిఈ ఆపరేషన్ ఘన్ పూర్ ఎలిశెట్టి రాంబాబు అన్నారు. స్టేషన్ ఘన్పూర్ పట్టణ కేంద్రంలోని సబ్ డివిజన్ కార్యాలయ ప్రాంగణంలో ఘనపూర్ టౌన్ , శివునిపల్లి సెక్షన్ల విద్యుత్ సిబ్బందితో సమీక్షా సమావే శం నిర్వహించిన డిఈ ఆపరేషన్ ఘనపూర్ టీజీఎన్పి డిసిఎల్ ఎలిశెట్టి రాంబాబు మాట్లాడుతూ సిబ్బంది ద్వారా డివిజన్ పరిధిలోని కొన్ని సమస్యాత్మక ప్రాంతా లను గుర్తించామని సంబంధిత గుత్తేదార్ల ద్వారా అట్టి ప్రాంతాల్లో విద్యుత్ పనులను మొదలు పెట్టి అతిత్వర లో సరఫరాలో సమస్యలను శాశ్వతంగా నివారించడమే కాకుండా భవిష్యత్తులో ఎలాంటి ప్రమాదాలు జరగకుండా తగిన చర్యలు తీసుకుంటామని అన్నారు. కార్యక్రమంలో ఏడిఈ పి రణధీర్ రెడ్డి, ఏఈలు పి శంకర్, శివ కుమార్,సబ్ ఇంజనీర్ పి సాధన, బి హరిత, ఫోర్మెన్ ఎడ్ల రాజేందర్, పెద్దిరెడ్డి, కాళ్లాం తదితరులు పాల్గొ న్నారు. విజయవంతంగా సంవత్సరకాలం పూర్తి చేసుకున్న సందర్భంగా డిఈని విద్యుత్ ఉద్యోగులు శాలువాతో ఘనంగా సన్మానించారు.

## బీసీల నోటికాడి ముద్దను లాక్కునే కుట్రలను తిప్పి కొట్టాలి



**ఆత్మకూరు, అక్టోబర్ 17 (జనంసాక్షి):** స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42% రిజర్వేషన్ కల్పించిన జీవో నెంబర్ 9ని హైకోర్టు కొట్టి వేసినందుకు నిరసనగా నేడు తలపెట్టిన బీసీ రాష్ట్ర బంద్ ను విజయవంతం చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి దామెరకొండ కొమురయ్య ప్రజాసంఘాల జేఏసీ జిల్లా చైర్మన్ పిలుపునిచ్చారు. ఈ మేరకు శుక్రవారం మండల కేంద్రంలో బంద్ కు సంబంధించిన వాల్ పోస్టర్లను వివిధ కుల సంఘాల నాయకులతో కలిసి వారు ఆవిష్కరించారు. కార్యక్రమంలో గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం మండల అధ్యక్షుడు మిర్యాల కుమార్,ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడు గుండెబోయిన బిక్షపతి, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు నదులురి రఘు మాదిగ,మండల ప్రధాన కార్యదర్శి వేల్పుల గణేష్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## భూకబ్జాలపై కొరడా ఝులిపించిన జిల్లా కలెక్టర్

**నిర్మల్ బ్యూరో, అక్టోబర్17,(జనంసాక్షి):** నిర్మల్ జిల్లా కేంద్రంలో భూ బకాసురులు ఆక్రమించిన ప్రభుత్వ భూములపై శుక్రవారం జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఆధ్వర్యంలో జిల్లా అధికారులు, కబ్జాదారుల నుండి విముక్తి కల్పించారు. అయ్యప్ప ఆలయం సమీపంలో ఉన్న దివ్య గార్డెన్ పక్కన గల సర్వే నం,534 లో ఉన్న ప్రభుత్వ భూమిని స్థానిక బీఆర్ఎస్ జిల్లా నాయకులు మాజీ డిసిసిబి అధ్యక్షులు అక్రమంగా నిర్మిస్తున్న కట్టడాలను కూల్చివేశారు. స్థానిక ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డి జిల్లా కలెక్టర్ కు స్వయంగా ఫిర్యాదు చేయడంతో అధికారులు స్పందించి అక్రమాలకు పాల్పడిన ప్రభుత్వ భూములను సర్వే నిర్వహించి అక్రమంగా నిర్మించిన ప్రహరీ గోడ నిర్మాణలను కూల్చివేశారు. సుమారు 20 ఎకరాల ప్రభుత్వ భూమి కబ్జాకు గురైనట్టు సమాచారం. దీనిపై సమగ్ర విచారణ జరిపి అక్రమార్కులపై చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు. భూకబ్జాలకు పాల్పడిన వారందరిపై చర్యలు తీసుకుంటే బాగుంటుందని పట్టణ ప్రజలు కోరుకుంటున్నారు.



## ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ "డాక్టర్ కొప్పుల మల్లేశం" కు ఘన సన్మానం



**ములుగు ప్రతినిధి, అక్టోబర్ 17(జనంసాక్షి):** జిల్లా కేంద్రం లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కొప్పుల మల్లేశం ని డిగ్రీ కళాశాల పూర్వ విద్యార్థులు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ కొప్పుల మల్లేశం మాట్లాడుతూ, సన్మానం చేసిన పూర్వ విద్యార్థులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, కళాశాల మీద, మన అందరిది కావున కళాశాలలో విద్యార్థుల హాజరు శాతాన్ని పెంపొందించడంలో పూర్వ విద్యార్థులు అయినా మీ వంతు సహకారం కావాలని కోరారు. అలాగే పూర్వ విద్యార్థులు కాసేపు ప్రిన్సిపాల్ తో ఆత్మీయంగా మాట్లాడుతూ కళాశాల గత స్మృతులను గుర్తు చేసుకుంటూ ప్రస్తుత పరిస్థితుల్లో ప్రభుత్వ విద్యా, వైద్యాన్ని ప్రోత్సాహించాలని, ప్రభుత్వాలు అందించే ఉచిత పథకాలు కావాలి కానీ, ప్రభుత్వ అందించే ఉచిత విద్య, వైద్యం వద్దా అని తెలియజేశారు. కావున ప్రభుత్వ విద్యా, వైద్యాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని, ప్రభుత్వ విద్యా సంస్థల్లో అత్యధిక హాజరు శాతం పెంపొందించి, ప్రభుత్వ విద్యను ప్రోత్సహించడం మన అందరి బాధ్యత అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు అచ్చునూరి కిషన్ ముదిరాజ్, కుక్కల నాగరాజు ముదిరాజ్, కోగిల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం నిరూపించిన బూర బాలకృష్ణ


- ప్రశంసలతో ముంచెత్తిన ఆత్మకూర్ పోలీసులు



**ఆత్మకూరు, అక్టోబర్ 17 (జనంసాక్షి):** అన్యాయం, స్వార్థం పెరుగుతున్న ఈ రోజుల్లో కూడా మానవత్వం ఇంకా సజీవంగా ఉందని ఆత్మకూరు గ్రామానికి చెందిన బూర బాలకృష్ణ నిరూపించారు. కటాక్షపూర్ గ్రామా నికి చెందిన వృద్ధురాలు ముత్యాల రాజమ్మ డబ్బులు పోగొట్టుకోగా, అవి దొరికిన హరికృష్ణ ఎలాంటి ఆలోచన లేకుండా వాటిని నేరుగా ఆత్మకూ రు పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లి అప్పగించారు. బూర బాలకృష్ణ నిస్వార్థతను గుర్తించిన ఆత్మకూరు సీఐ సంతోష్, ఎస్సై తిరుపతి వ్యక్తిగతంగా అభినందించి, ఆయనను ప్రశంసలతో సత్కరించారు. "ఇలాంటి సత్ప్రవ సాలు సమాజంలో మానవత్వాన్ని నిలబెడతాయి. ప్రతి ఒక్కరూ బాలకృ ష్ణను ఆదర్శంగా తీసుకోవాలి" అని సీఐ సంతోష్ తెలిపారు. బూర బాలకృ ష్ణచేసిన ఈ మానవతా చర్య స్థానికుల్లో చర్చనీయాంశమైంది. మంచి మనసు ఎప్పటికీ చర్చనీయాంశమైంది సిఐ సంతోష్ తెలిపారు.

## నేటి బిసి బందుకు మాల మహానాడు సంపూర్ణ మద్దతు

- మల్యాల బాల నర్సయ్య



**బచ్చన్నపేట అక్టోబర్ 17 (జనంసాక్షి):** బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కోసం నేడు తలపెట్టిన రాష్ట్రవ్యాప్త బందుకు జాతీయ మాల మహా నాడు సంపూర్ణ మద్దతు తెలుపుతుందని జాతీయ మాల మహానాడు జనగామ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మల్యాల బాల నరసయ్య అన్నారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఐదు శాతం ఉన్న ఓసీలు పది శాతం రిజర్వేషన్లు పొందితే అధిక జనాభా ఉన్న బీసీలు 42 శాతం రిజర్వేషన్లు కోరడం తప్పు కాదన్నారు. బీసీల పోరాటం న్యాయమైందని నేడు జరగబోయే బందుకు జిల్లా వ్యాప్తంగా మాలల మద్దతు ఉంటుందన్నారు.

## భవిత సెంటర్ ఆకస్మిక తనిఖీ చేసిన డీఈవో రంగయ్య నాయుడు

**వరంగల్ ఈస్ట్, అక్టోబర్ 17 (జనంసాక్షి) :** ఎల్ బి నగర్ మౌలాలి ప్రాథమిక పాఠశాల లో గల భవిత సెంటర్ లో జరుగుతున్న భవన మరమ్మత్తు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, అదేవిధంగా నాణ్యత తో పనులు పూర్తి చేయాలని సంబంధిత ఇంజనీర్ లను ఆదేశించారు. ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లల (సి డబ్ల్యూ ఎస్ ఎన్ విద్యార్థుల) తో కొద్దిసేపు మాట్లాడినారు. వారు ఎలా నేర్చుకుంటున్నా రూ, వారి యొక్క ప్రత్యేక అవసరాలను తెలుసు కున్నారు. తర్వాత ప్రాథమిక పాఠశాల మౌలాలి, ప్రభుత్వ ఉన్నత పాఠశాల మాసూమ్ అలీ పాఠశాల ఉపాధ్యాయుల హాజరు రిజిస్టర్, ఉపాధ్యాయుల సెలవు పత్రములు, విద్యార్థుల ఉపస్థితి ,తల్లిదండ్రుల సమావేశాల తదితర వివరాల గురించి అడిగి తెలుసుకున్నారు.అందుకు అనుగుణంగా ప్రధాన ఉపాధ్యాయులకు తగిన సూచనలు అందచేశారు. భవిత సెంటర్ మరమ్మతుల పనుల గురించి మరొక పదిహేను రోజులలో తిరిగి విజిట్ చేస్తామని అన్నారు. కలెక్టర్ గారు త్వరలో తనకి చేస్తారు అని అన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లాసైన్స్ ఆఫీసర్ మరియు సమ్మిళిత విద్యా జిల్లా కో ఆర్డినేటర్ డాక్టర్ కట్ల శ్రీనివాస్, ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఇంచార్జ్ ప్రధాన ఉపాధ్యాయులు జయబాల రెడ్డి, ప్రాథమిక పాఠశాల మౌలాలి ప్రధాన ఉపాధ్యాయులు జోసేఫ్, భవిత సెంటర్ సమ్మిళిత విద్యా ఉపాధ్యాయులు స్వాతి పాల్గొన్నారు.



# కుటుంబ కలహాలతో వ్యక్తి ఆత్మహత్య

**చిట్యాల, అక్టోబర్ 17 (జనంసాక్షి):** మండలంలోని భావు సింగ్ పల్లి గ్రామానికి చెందిన జల్లా రమేష్ (30) కుటుంబ కలహాలతో క్రిమిసంహారక మందు తాగి ఆత్మహత్యకు పాల్పడినట్లు గ్రామస్తులు తెలిపారు. గ్రామానికి చెందిన జల్ల రమేష్ నిత్యం మద్యానికి బానిసై భార్య రజితతో గొడవపడేవాడని తెలిపారు. పలుమార్లు గ్రామస్తులు మార్పు కోసం ప్రయత్నించినప్పటికీ అతనిలో మార్పు రాలేదని చెప్పారు. ఈనెల 16న మద్యం మత్తులో ఇంట్లో ఎవరూ లేని సమయంలో క్రిమిస ంహారకమందు సేవించినట్లు చెప్పారు. మండల కేంద్రంలోని సివిల్ ఆస్పత్రిలో ప్రథమ చికిత్స అనంతరం ఎంజిఎంకు తరలించినట్లు చెప్పారు. చికిత్స పొందుతూ రమేష్ శుక్రవారం మృతి చెందినట్లు భార్య రజిత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రావణ్ కుమార్ తెలిపారు. మృతుడికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు.

## తప్పుడు కుల ధ్రువీకరణ పత్రం పొందిన మహిళకు శిక్ష

**మంచిర్యాల ప్రతినిధి అక్టోబర్ 17 (జనంసాక్షి):** మంచిర్యాల పట్టణానికి చెందిన ఓ మహిళ తమ పద్మశాలి కులాన్ని దాచిపెట్టి తప్పుడు డాక్యుమెంట్ సృష్టించి షెడ్యూల్ కులం సర్టిఫికెట్ పొందిన మహిళకు కోర్టు శిక్ష విధించిందని మంచిర్యాల సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రమోద్‌రావు తెలిపారు. పూర్తి వివరాల్లోకెళ్తే మంచిర్యాల పట్టణానికి చెందిన చిలకమర్రి రాధా అనే మహిళ పద్మశాలి కులం అయినప్పటికీ ఆ కులం పేరును దాచిపెట్టి తప్పుడు డాక్యుమెంట్ సృష్టించి రెవెన్యూ అధికారులకు సమర్పించి షెడ్యూల్ కులం సర్టిఫికెట్ తీసుకుందని ఆమెపై 2018 లో కేసు నమోదైందని పేర్కొన్నారు . ఎస్సీ కులం సర్టిఫికేట్ తో సంబంధిత మహిళ బ్యాంకులో 5 లక్షల రూపాయల లోను కూడా తీసుకున్నారని పేర్కొన్నారు. దురుద్దేశంతో అధికారులను తప్పుదోవ పట్టించి బ్యాంకు అధికారులను మోసం చేసిన రాధపై మంచిర్యాల న్యాయ స్థానంలో నేరం రుజువు కావడంతో న్యాయమూర్తి నిరోషా, రాధకు రెండు సంవత్సరాల సాధారణ జైలు శిక్ష, దాంతో పాటు 10,000 జరిమానా విధించినట్లు సిఐ తెలిపారు.

## బాసర విలేకరుల నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక



**బాసర, అక్టోబర్ 17(జనంసాక్షి):** నిర్మల్ జిల్లా బాసర మండలంలోని ప్రెస్ / ఎలక్ట్రానిక్ మీడియా ఆధ్వర్యంలో శుక్రవారం నూతన కార్యవర్గం సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ ఎన్నిక సీనియర్ పాత్రికేయుల సమక్షంలో సుమారు 30 మంది విలేకరులు పాల్గొని నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షులుగా కొండూరి ప్రతాప్ రావు, దేవుని శంకర్రావు, అధ్యక్షులుగా యాదవ్ దత్తు పటేల్, ఉపాధ్యక్షులుగా గణేష్ పటేల్, పింప్లే రామేశ్వర్, ప్రధాన కార్యదర్శిగా రత్నల్లి రమేష్, సంయుక్త కార్యదర్శిగా గడ్డం రాజేందర్, గురప్ప శంకర్, కోశాధికారిగా మల్లెల మేజెస్, పిఆర్ఓగా కారేగం సాయందర్, సలహాదారులుగా కోరువ సదానంద్, మమ్మాయి మహేందర్, భిస్నే సంతోష్, పల్లె హరిదాస్, అల్లాపూర్ సుధాకర్, అల్లం అనిల్, కమిటీ సభ్యులుగా బత్తిరి ప్రసాద్, దొడ్ల నాగేష్, ఇందూర్ అనిల్, సోలంకి రవి పటేల్, జంగం మహేష్, వేంపల్లి సంతోష్ గౌడ్, దావురాజు, బచ్చువారి రవి, విజయ్ ఎమ్మెవార్, అవదు, విశాల్ గా ఏకగ్రీవంగ ఎన్నికయ్యారు.

## సీజేఐ పై దాడి చేసిన వ్యక్తి పై కేసు నమోదు చేయాలి

**లక్షెట్టిపేట, అక్టోబర్ 17 (జనంసాక్షి):** సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయి పైన దాడి చేసిన రాకేష్ కిషోర్ పైన దేశద్రోహం కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని ఎమ్మార్పీఎస్ ఆధ్యక్షుడు మంతెన నవీన్ మాదిగ డిమాండ్ చేశారు . .శుక్రవారం నాడు మంచిర్యాల జిల్లా దండేపెల్లి మండలం తహసిల్దార్ కార్యాలయం ముందు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఎమ్మార్వో దేశపాండే కి వినతిపత్రం అందజేశారు. అధ్యక్షుడు మంతెన నవీన్ మాదిగ మాట్లాడుతూ... సీజేఐ దళితుడయినందునే దాడి యత్నం జరిగిందని వెంటనే నిందితుడని అరెస్టు చేసి శిక్షించాలని ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో లింగంపెల్లి బాపన్న మాదిగ, కొల్లూరి సతీష్ మాదిగ, జిల్లపెల్లి వినయ్ రాజ్ మాదిగ మంతెన నిశాంత్ మాదిగ, కొంగల ప్రవీణ్ మాదిగ తదితరులుపాల్గొన్నారు.



# లంబాడీలను తొలగించాలని కోరుతూ ఐటీడీఏ ముట్టడి

### ఆదివాసీ ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్ పూనెం శ్రీనివాస్



**ఏటూరునాగారం, అక్టోబర్ 17(జనంసాక్షి):** ఆదివాసీ సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ సమావేశం ఏటూరునాగారం లోని గిరిజన భవన్ లో తుడుందెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కబ్బక శ్రావణ్ కుమార్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జేఏసీ చైర్మన్ పూనెం శ్రీనివాస్ మాట్లాడుతూ లంబాడీలను తొలగించడానికి 100% అవకాశాలు ఉన్నాయని, లంబాడీల తొలగింపు ధ్యేయంగా అందరు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. మన పోరాటం ప్రభుత్వంతోనే తప్ప లంబాడీలతో కాదన్నారు. ఆదివాసీలు ఎన్నో ఏళ్లుగా నష్టపోవడానికి ప్రభుత్వ అధికారులే కారణమని ఇప్పటికైనా వాస్తవాన్ని గ్రహించి అక్రమంగా ఎస్టీ హోదా అనుభవిస్తున్న లంబాడీలను తొలగించాలని డిమాండ్ చేశారు. లంబాడీల తొలగించాలని కోరుతూ నవంబర్ మూడో తేదీ సోమవారం రోజున ఏటూరునాగారం ఐటిడి ముట్టడి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఇట్టి ముట్టడి కార్యక్రమానికి ఆదివాసీ ప్రజలు విద్యార్థులు నిరుద్యోగులు, ఉద్యోగులు మహిళలు అందరూ అధిక సంఖ్యలో పాల్గొని ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. జేఏసీ కో చైర్మన్ కొరస నరసింహమూర్తి మాట్లాడుతూ ఆదివాసీల హక్కులను చట్టాలను కాపాడుకోవడానికి ఐక్యంగా ఉద్యమించాల్సిన అవసరం ఉందని ప్రజలందరూ పెద్ద ఎత్తున తరలివచ్చి ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మన్యసీమ రాష్ట్ర అధ్యక్షులు గొప్ప వీరయ్య, భూమిపుత్ర రాష్ట్ర అధ్యక్షులు పూనెం రామచందర్, ఆదివాసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మడి సాయిబాబా, ఆదివాసీ అడ్వకేట్ కల్తీ కుమారస్వామి, ఆదివాసీ నవనిర్మాణ సేన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వాసం నాగరాజు, తుడుం దెబ్బ పొలిట్ బ్యూరో సభ్యులు పొడెం బాబు, ఆదివాసీ సీనియర్ నాయకులు పోడెం కృష్ణ ప్రసాద్, తుడుందెబ్బ జిల్లా అధ్యక్షులు చందా మహేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి కాపుల సమ్మయ్య, జిల్లా ఉపాధ్యక్షులు చింత సోమ్రాజ్, కుచింటి చిరంజీవి, ఏఎస్పీ జిల్లా అధ్యక్షులు పర్షిక సతీష్, ఆదివాసి మహిళా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొమరం లక్ష్మీకాంత, జిల్లా అధ్యక్షురాలు పోశెట్టి అనసూయ, ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర నాయకులు పాయం భారతి, తుడుం దెబ్బ సీనియర్ నాయకుడు నల్లబోయిన లక్ష్మణ్, ఆదివాసీ సేన నాయకులు చింతరావు తదితరులు పాల్గొన్నారు.

# సాక్షి ఎడిటర్, సిబ్బంది పై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలి

### టియూడబ్ల్యూజె (ఐజేయు)



**మంచిర్యాల ప్రతినిధి, అక్టోబర్ 17, (జనంసాక్షి):** కల్తీ మద్యం విక్రయించి నలుగురు ప్రాణాలకు బలిగొన్న లిక్కర్ మాఫియాను వదిలి వార్తలు రాసినా సాక్షి ఎడిటర్ ధనుంజయ రెడ్డి, సిబ్బందిపై పెట్టిన అక్రమ కేసులను ఏపీ ప్రభుత్వం వెంటనే ఎత్తివేయాలని టియూడబ్ల్యూజె ఐజేయు మంచిర్యాల జిల్లా అధ్యక్ష కార్యదర్శులు దేగ సత్యం, పింగిళి సంపత్ రెడ్డి లు డిమాండ్ చేశారు. శుక్రవారం నాడు మంచిర్యాల పట్టణంలో ఐబి చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట టియూడబ్ల్యూజె ఐజేయు ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలు ధరించి జర్నలిస్టులు నిరసన వ్యక్తం చేశారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ...నకిలీ మద్యంపై వార్తలు ప్రచురించిన సాక్షి మీడియాపై చంద్రబాబు ప్రభుత్వం చేస్తున్న కుట్రలను , వేధింపులను విరమించుకోవాలని పేర్కొన్నారు . మద్యం వార్తలపై ఏపీ ప్రభుత్వం గత నాలుగు రోజులుగా సాక్షి ఎడిటర్ ధనుంజయ రెడ్డికి పలు మార్లు నోటీసులు ఇవ్వడాన్ని ఏపీ ప్రభుత్వ అరాచక పాలన, దమనకాండ కు ఇదే నిదర్శనం అన్నారు. సాక్షి మీడియాపై ఏపీ ప్రభుత్వ కుట్ర సరైంది కాదని, మీడియా గొంతు నొక్కడం చూస్తుంటే పత్రిక స్వేచ్ఛపై దాడిగా పేర్కొన్నారు. సాక్షి ఎడిటర్ తో పాటు జర్నలిస్టులపై నమోదు చేసిన తప్పుడు కేసులు వెంటనే ఎత్తివేయాలని ప్రజా సంఘాలు, జర్నలిస్టులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సాక్షి బ్యూరో ఆకుల రాజు, జర్నలిస్టులు సురేష్ చౌదరి, శ్రీనివాస్, వంశీకృష్ణ, కాచం సతీష్, రవిరాజు, ఉదయ్, కలవల శ్రీనివాస్, దేవరాజ్, నరేష్, పూరెళ్ళ లక్ష్మణ్, యెర్రం ప్రభాకర్,ఆవుల శ్రీధర్ ప్రజా సంఘాల నాయకులు దేవి పోచం, గుమ్ముల శ్రీనివాస్ పాల్గొన్నారు.

## మహిళలు ఆర్థిక అభివృద్ధి సాధించేందుకే డెయిరీ ఏర్పాటు చేస్తున్నాం

### ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి



**పరకాల, అక్టోబర్ 17 (జనంసాక్షి):** మహిళలు ఆర్థిక అభివృద్ధి సాధించడానికి డైరీ ఏర్పాటు చేస్తున్నామని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. శుక్రవారం హనుమకొండ భవాని నగర్ లోని తన నివాసంలో పరకాల మహిళా పాల డైరీ పై అధికా రులు,పరకాల మహిళా పాల ఉత్పత్తిదారుల సహకార సమాఖ్య లిమిటెడ్ కార్యవర్గ సభ్యులతో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పరకాల మహిళా డెయిరీ విజయవంతంగా నిర్వహించేందుకు కమిటీని ఏర్పాటు చేసుకున్నాము అని,మహిళలు తలుచుకుంటే సాధించలేనిది అంటూ ఏమీ లేదన్నారు. మహిళలు ఆర్థికాభివృద్ధి చెందడం ద్వారా ఆ కుటుంబాలు ముందుకెళ్తాయన్నారు. మహిళలు ఐక్యమత్యంగా ఉండి అనేక రంగాలలో విజయవంతంగా ముందుకు వెళ్తున్నారని అన్నారు. మహిళలు పరస్పర సహకారంతో విజయవంతంగా నిర్వహిస్తున్న ములుకనూరు మహిళా డెయిరీ మహిళా శక్తికి నిదర్శనం అని అన్నారు. ములుకనూరు డెయిరీ మాదిరిగానే పరకాల మహిళా డెయిరీ కూడా రానున్న రోజుల్లో విజయవంతంగా నడవాలన్నారు. పాల డెయిరీ నిర్వహణకు పట్టుదలతో పని చేసి స్ఫూర్తిదాయకంగా నిలవాలన్నారు. డైరీలో సభ్యుల సంఖ్య పెరిగే విధంగా అవగాహన కల్పించాలన్నారు.

## ది విజ్డమ్ స్మార్ట్ పాఠశాలలో ముందస్తు దీపావళి సంబరాలు

**నిర్మల్ రూరల్, అక్టోబర్ 17(జనంసాక్షి):** జిల్లా కేంద్రంలోని ది విజ్డమ్ స్మార్ట్ పాఠశాలలో ముందస్తు దీపావళి వేడుకలను శుక్రవారం నిర్వహించారు. పాఠశాల విద్యార్థులు ఉత్సాహంగా కార్యక్రమంలో పాల్గొన్నారు. విద్యార్థులు రూపొందించిన రంగోళీలు,అలంకరణలు, దీపాలతో పాఠశాల ప్రాంగణమంతా పండుగ వాతావరణంతో నిండిపోయింది. విద్యార్థుల నృత్యాలు,పాటలు, బాణాసంచ ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ సందర్భంగా పాఠశాల కరెస్పాండెంట్ లక్ష్మీ మాట్లాడుతూ దీపావళి అనేది కేవలం వెలుగుల పండుగ మాత్రమే కాదని,మనసుల మధ్య స్నేహం,ప్రేమ,సానుభూతి వెలిగించే పండుగ అని తెలిపారు. దీపావళి పండుగను అందరూ పర్యావరణ హితంగా, ఆనందంగా జరుపుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులతో పాటు విద్యార్థులు,సిబ్బంది పాల్గొన్నారు



# చీఫ్ జస్టిస్ పై దాడి చేసిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలి




**శాయంపేట, అక్టోబర్ 17 (జనం సాక్షి)** భారత అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టులో చీఫ్ జస్టిస్ బిఆర్ గవాయి పై బూటు విసిరి దాడికి పాల్పడ్డ అడ్వకేట్ రాకేష్ కిషోర్ ని అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని ఎమ్మార్పీఎస్ మండల నాయకులు తుడుం వెంకటేష్ మామిడి భాస్కర్ మాదిగలు డిమాండ్ చేశారు.శాయంపేట తహసిల్దార్ కార్యాలయం ముందు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి గవాయ్ పై జరిగిన దాడికి నిరసనగా నల్ల రిబ్బన్లు ధరించి ఎమ్మార్పీఎస్ నిరసన ప్రదర్శన ధర్నాను నిర్వహించడం జరిగింది.ఎమ్మార్వో కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం మాట్లాడుతూ.. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బి ఆర్ గవాయి దళితుడు కావడం వల్లనే ఈ దాడి జరిగిందని అన్నారు. గవాయ్ స్థానంలో అగ్రకులాలకు చెందిన జడ్జి ఉంటే ఈ దాడి జరిగి ఉండేది కాదని అన్నారు. గవాయిపై జరిగిన దాడితో దళితుల ఆత్మగౌరవం ప్రమాదంలో పడింది అని అన్నారు. దళితులు ఉన్నత స్థానంలో ఉండడాన్ని ఉన్నత వర్గాలకుచెందిన శక్తులుజీర్ణించుకోలేకపోతున్నాయని, ఈ సంఘటన జరిగి పది రోజులు గడుస్తున్న ఇప్పటికీ నేరస్తుడి మీద కేసులు పెట్టకపోవడం, అరెస్ట్ చేయకపోవడం దుర్మార్గమని అన్నారు. ఎన్నో సంఘటనల మీద కేసులు సుమోటోగా తీసుకుంటున్నటువంటి పోలీసు వ్యవస్థ అలాగే న్యాయవ్యవస్థలు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి మీద దాడి జరిగితే ఎందుకు సుమోటోగా తీసుకోవడం లేదని ప్రశ్నించారు.సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పై జరిగిన దాడిపై కేసు నమోదు చేయకపోతే ఈదేశంలో సామాన్యుల పరిస్థితి ఏ విధంగా ఉంటుందని ప్రశ్నించారు . ఇకనైనా తక్షణమే దాడి చేసిన నిందితుడిని అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని , వెంటనే కేసు నమోదు చేయాలని అలాగే ఈ సంఘటన వెనుక ఉన్న శక్తులను గుర్తించడానికి సుప్రీంకోర్టు రిటైర్డ్ జడ్జితో కమిటీ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.సిజే పై దాడి చేయడం అంటే యావత్తు న్యాయ వ్యవస్థ మీద, భారత రాజ్యాంగం మీద ప్రజాస్వామ్య స్ఫూర్తి మీద దాడి చేయడమేనని, ఇలాంటివి ఈ వ్యవస్థకు అత్యంత ప్రమాదకరమైనదని మండిపడ్డారు. రాజ్యాంగ విలువల పట్ల లోతైన అవగాహన, సామాజిక న్యాయం పట్ల స్పష్టత, ఎన్నో చారిత్రాత్మకమైన తీర్పులు వెల్లడించిన జ్ఞాన సంపన్నుడిగా పేరుగాంచిన, రాజ్యాంగమే ప్రామాణికంగా భావించే న్యాయ కోవిదుడిపై దాడికి దిగడం అనాగరికమైన చర్య అని, ఈదాడికి పాల్పడ్డ నిందితుని అరెస్ట్ చేసేంతవరకు, దళితులకు రక్షణ కల్పించేంతవరకు ఈ పోరాటం ఆగదని అన్నారు. మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు అక్టోబర్ 27న లక్షలాది మందితో హైదరాబాదులో దళితుల ఆత్మగౌరవ ప్రదర్శనను నిర్వహించితీరుతా మనిఅన్నారు. ఈకార్యక్రమంలోఅరికిల దేవయ్య, ముఖేష్ ,తుడుం వెంకటేష్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# దళాలను నమ్మి మోసపోవద్దు



**చిట్యాల, అక్టోబర్ 17 (జనంసాక్షి)** ఆరుగాలం రైతులు కష్టపడి పండించిన పంటలను దళాలను నమ్మి మోసపోవద్దని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ గుమ్మడి శ్రీదేవి అన్నారు. ఈ మేరకు మండల కేంద్రంలో శుక్రవారం వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం ఆవరణలో చైర్మన్ గుమ్మడి శ్రీదేవి, పత్తి విక్రయాలపై సూచనలతో కూడిన వాల్ పోస్టర్లు ఆవిష్కరించారు. అనంతరం వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆరుగాలం కష్టపడి పండించిన పంటలను దళారులకు అమ్మి మోసపోవద్దని తెలిపారు.పత్తి రైతులు ముందస్తు కాపాస్ కిసాన్ స్లాట్ బుకింగ్ చేసుకుని సమీపంలో మిల్లుల వద్ద విక్రయించుకోవాలన్నారు. అలాగే పంట నమోదు తో పాటు బ్యాంకుకు తమ ఆధార్ కార్డును లింకు చేయాలని పలు సలహాలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ కార్యదర్శి లా షరీఫ్, సూపర్వైజర్ రాజేందర్ ,సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# అంతరాష్ట్ర వంతెన వద్ద వాహనాల తనిఖీ

**కాళేశ్వరం , అక్టోబర్ 18,( జనం సాక్షి).** భూపాలపల్లి జిల్లాలోని కాళేశ్వరం అంతర్ రాష్ట్ర వంతెన వద్ద కల బార్డర్ చెక్ పోస్ట్ వద్ద కాటారం డిఎస్పి సూర్యనారాయణ , మహాదేవపూర్ సిఐ వెంకటేశ్వర్లు కాళేశ్వరం ఎస్సై జి తమాషా రెడ్డి, రెండవ ఎస్ ఐ కె భగవత్ ఆధ్వర్యంలో ఆకస్మిక వాహనాల తనిఖీలు నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా వాహన పత్రాలు లేని వాహనాదారులకు చలాన్లు విధించి మద్యం త్రాగి వాహనాలు నడిపే వారిపై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నెంబర్ ప్లేట్ లేని వాహనాలకు నెంబర్ ప్లేట్ లు బిగించడం జరిగింది. ఈ వాహన తనిఖీలలో స్థానిక పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# మహిళలు ఆర్థికంగా బలపడాలి

**వరంగల్ ఈస్ట్, అక్టోబర్ 17 (జనం సాక్షి)** అంతర్జాతీయ పేదరిక నిర్మూలన దినోత్సవం సందర్భంగా వరంగల్ జిల్లా న్యాయసేవాధికార సంస్థ, కార్యదర్శి యం.సాయి కుమార్ ఆదేశాల మేరకు రంగశాయి పేట లోని, మహిళా స్వశక్తి భవన్, వరంగల్ లో పేదరిక నిర్మూలన అంశంపై, సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు కె.మల్లారెడ్డి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా చీఫ్ లీగల్ ఏయిడ్ కౌన్సిల్ ఆర్. సురేష్ పాల్గొని మాట్లాడుతూ "పేదరిక నిర్మూలనలో మహిళలు ప్రత్యేక చొరవ చూపాలని తెలిపారు. నిరక్షరాస్యత, నైపుణ్యాలను సద్వినియోగం చేసుకోక పోవడం వల్లనే పేదరికం పెరుగుతుంది అని తెలిపారు. మహిళలు ఆర్థికంగా బలపడడానికి స్వయం ఉపాధి పథకా లను అనుసరించాలని సూచించారు. మహిళలు ఆర్థి కంగా బలపడి మహిళా సాధికారతకు కృషి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిడబ్ల్యుసి మెంబర్ దామోదర్, సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కె.మల్లారెడ్డి, సెక్రటరీ రాజేంద్రప్రసాద్, మహిళా కార్యదర్శి విజయ కుమారి, కరుణాకర్, కేడల పద్మ, జగ్గారావు, వెంకటేశ్వర్లు, మల్లికార్జున్, పూర్ణచందర్, వీరస్వామి, సత్యనారా యణ వివిధ మహిళా సంఘాల గ్రూపులు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ లలిత అమ్మవారి గుడికి పావు కిలో వెండి బహూకరణ

**వరంగల్ ఈస్ట్, అక్టోబర్ 17 (జనం సాక్షి)** వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని కరీమాబాద్ కాశి కుంట, పోచమ్మ దేవాలయంలో ఉన్న శ్రీ లలితా మహా త్రిపుర సుందరి దేవి ఆలయంలో శుక్రవారం అమ్మవారికి కిరీటం వెనుక ఉండే సూర్యప్రతి బింబం కోసం పావు కిలో (250 గ్రాముల) వెండిని బహూకరించిన స్థానిక భక్తుడు చెట్టి రాజు దంపతులు . అమ్మవారి మీద ఉన్న భక్తితో తాను పావు కిలో వెండి బహూకరించినట్లు రాజు వివరించారు.ఈ కార్యక్రమంలో శ్రీ మాతాజీ, శ్రీరాముల వీరన్న, మాటేటి భాగ్య, భాస్కర్, వేణు తదితర భక్తులు పాల్గొన్నారు.



# పోలీసుల అదుపులో కేబుల్ వైరు దొంగలు




**మహదేవపూర్ అక్టోబర్ 17 (జనం సాక్షి)** మేడిగడ్డ బ్యారేజీ వద్దగల కరెంటు స్తంభాలకు ఉన్న కాపర్ కేబుల్ వైర్ దొంగతనం చేసిన ముగ్గురు నేరస్తులను పట్టుకొని పోలీస్ స్టేషన్కు తరలించినట్లు పోలీసులు తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు శుక్రవారం రోజున ఎస్సై పవన్ కుమార్ తన సిబ్బందితో కలిసి మేడిగడ్డ బ్యారేజీ ప్రాంతంలో వాహనాల తనిఖీ నిర్వహిస్తుండగా ముగ్గురు వ్యక్తులు అనుమానాస్పదంగా తిరుగుతూ పోలీసు వారిని చూసి పారిపోతుండగా పట్టుకొనివారిని విచారించగా అంబటిపల్లి గ్రామానికి చెందిన వడ్ల వినోద్ కుమార్. నల్ల సతీష్. గుజ్జుల మహేష్. ముగ్గురము కలిసి కేబుల్ వైర్ దొంగతనం చేసి అమ్ముకొని వచ్చిన డబ్బులను ముగ్గురం కలిసి పంచుకుంటున్నామని తెలిపినట్లు పోలీసులను. వారి దగ్గర ఉన్న 120 కేజీల కాపర్ వైర్ 1 లక్ష ముప్పై వేల రూపాయలవిలుగలది స్వాధీనం చేసుకోవడం జరిగిందనిపోలీసులు తెలిపారు. ఈ నేరస్తులను పట్టుకోవడంలో సాంకేతిక ఆధారాలు సీసీ కెమెరాలు వెహికల్స్ చెకింగ్. టెక్నికల్ డాటా ద్వారా సేదించడం జరిగిందని ఇట్టి కేసును అతి తక్కువ కాలంలో సేదించినమహాదేవపూర్ పోలీసులను కాటారం డిఎస్పి సూర్యనారాయణ అభినందించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ సూర్యనారాయణ. సీఐ వెంకటేశ్వర్లు . ఎస్సై పవన్ కుమార్ఉన్నారు.

# శ్రీ చైతన్య పాఠశాలలో ఘనంగా దీపావళి సంబరాలు



**నర్సంపేట అక్టోబర్ 17 ( జనం సాక్షి)** నర్సంపేట శ్రీ చైతన్య పాఠశాలలో దీపావళి పండుగను పురస్కరించుకొని ముందస్తు దీపావళి ఉత్సవాలను జరుపుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ కె అమర్నాథ్ . మాట్లాడుతూ పురాణాల ప్రకారం దీపావళి పండుగ జరుపుకోవడానికి అనేక కథలు ఉన్నప్పటికీ అవన్నీ కూడా చెడుపై మంచి సాధించే విజయంగా చీకట్లను పారదోలే వెలుగుల అజ్ఞానంపై విజ్ఞానం సాధించే విజయానికి గుర్తుగా దీపావళి పండుగను జరుపుకుంటారని తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ శ్రీవిద్య, శ్రీధర్. , డిజిఎం చేతన్ , ఏ జీ ఎం పద్మాకర్ ,అకాడమిక్ కోఆర్డినేటర్ తిరుమల్ రెడ్డి , సి బ్యాచ్ ఇంచార్జ్ చంద్రకాంత్ , జోనల్ నాసా ఇంచార్జ్ రాజ్ కుమార్ , ప్రైమరీ ఇంచార్జ్ స్రవంతి , ప్రీ ప్రైమరీ ఇంచార్జ్ మానస , ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# మెరుగైన వైద్య సేవలు అందించాలి



**పరకాల, అక్టోబర్ 17 (జనం సాక్షి):**వైద్యం కోసం హాస్పిటల్ కి వచ్చే వారికి మెరుగైన సేవలు అందించాలని హనుమకొండ జిల్లా వైద్యాధికారి డాక్టర్ అప్పయ్య అన్నారు. శుక్రవారం రోజున పరకాల పట్టణంలో నూతనంగా నిర్మిస్తున్న ఆరోగ్య కేంద్రం నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. ప్రారంభానికి సిద్ధం చేసి త్వరలోనే ప్రజలకు అందుబాటులోకి తీసుకో స్తామని తెలిపారు. అనంతరం కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను సందర్శించి ఇన్ పేషెంట్ వార్డ్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మందులకు ఎలాంటి కొరత లేదని, ముందుగా సెంట్రల్ డ్రగ్ స్టోర్ నుండి తెప్పించుకోవాలని సూచించారు. అనంతరం పిపి యూనిట్, బ్లడ్ బ్యాంకు ను సందర్శించారు. టీబీ ముక్తి భారత్లో భాగంగా వ్యాధిగ్రస్తులను గుర్తించేందుకు స్క్రీనింగ్ క్యాంపులను వినియోగించుకోవాలన్నారు. హాస్పిటల్ సూపరెండెంట్ డాక్టర్ గౌతమ్ చౌహాన్, ఆర్ఎంఒ డాక్టర్ బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ గ్రామ యూత్ అధ్యక్షుల నియామకం

## మండల యూత్ అధ్యక్షులు గడ్డం క్రాంతి

**మల్హర్, అక్టోబర్ 17(జనం సాక్షి)**తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ దుద్దిళ్ల శ్రీను బాబు ఆదేశాల మేరకు మల్హర్ రావు మండలం యూత్ అధ్యక్షులు గడ్డం క్రాంతి ఆధ్వర్యంలో మల్హర్ రావు మండలం లో అన్ని గ్రామాలకు నూతన కాంగ్రెస్ పార్టీ గ్రామ యూత్ అధ్యక్షుల నియామకం ఉన్నందున మాజీ ప్రజా ప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ మహిళ నాయకురాలు,యూత్ నాయకులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా మండల యూత్ అధ్యక్షులు గడ్డం క్రాంతి ఒక ప్రకటన లో పేర్కొన్నారు.

# ఎస్‌బిఐ మినీ బ్యాంకులో రూ.59 వేలు గోల్‌మాల్!

గ్రామంలో శుక్రవారం వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళితే.... ఇదే గ్రామానికి చెందిన అడ్డగట్ల స్రవంతి గ్రామంలో గత పది సంవత్సరాలుగా ఎస్ బిఐ మినీ బ్యాంక్ (వినియోగదారుల సేవా కేంద్రం)ను నడిపిస్తుంది. ఇదే గ్రామానికి చెందిన ఆరెల్లి సాంబయ్య ప్రతి ఏడాది రూ.1 వేయి 506 చొప్పున 21 సంవత్సరాల పాటు ఎల్ఐసి ఇన్సూరెన్స్ ను కట్టాడు.ఈ ఏడాది మార్చి 19వ తేదీన ఎల్ఐసి కి సంబంధించిన ఇన్సూరెన్స్ డబ్బులు రూ. 59 వేల 581 తన అకౌంట్లో ఎల్ఐసి నిర్వాహకులు జమ చేశారు. డబ్బులు పడ్డాయా.. లేదా... అని తెలుసుకుందామని స్థానిక వినియోగదారుల సేవా కేంద్రానికి వెళ్ళాడు. వెళ్ళినప్పుడల్లా తనతో ఎస్ బిఐ ఆర్గనైజర్ అడ్డగట్ల స్రవంతి వేలిముద్ర పెట్టించుకుని డబ్బులు పడలేదని చెప్పడంతో తిరిగి వెళ్ళిపోయేవాడు. ఎల్ఐసి నిర్వాహకులను అడగగా మార్చి 19వ తేదీనే అకౌంట్లో జమ చేశామని చూపించారు. దీంతో అనుమానం వచ్చి బ్యాంక్ స్టేట్ మెంట్ తీయించి చూడగా మార్చి 23వ తేదీన రూ. 29 వేలు, ఏప్రిల్ 4వ తేదీన రూ.30 వేలు తన అకౌంట్లో నుండి డబ్బులు డ్రా చేసినట్లుగా ఉన్నాయి. దీంతో లబోదిబోమంటూ స్థానిక వినియోగదారుల సేవా కేంద్రం వద్దకు వెళ్లి నిర్వాహకురాలిని అడిగాడు. దీంతో ఆమె రూ.29 వేలు ఒకసారి, రూ.30 వేలు ఒకసారి వేలిముద్ర పెట్టుకొని డ్రా చేసుకొని తీసుకువెళ్లావని తెలిపింది. దీంతో కంగు తిన్న అతను గ్రామ పెద్దలను ఆశ్రయించి తనకు మోసం జరిగిందని న్యాయం చేయాలని కోరుతూ వినియోగదారుల సేవా కేంద్రం వద్దకు శుక్రవారం తన కుటుంబ సభ్యులతో కలిసి వెళ్లి ఆందోళన చేపట్టాడు. తాను డబ్బులు డ్రా చేసుకోలేదని తనతో వేలిముద్ర పెట్టించుకుని డబ్బులు స్వాహా చేశారని ఆవేదన వ్యక్తం చేశాడు. గ్రామస్తులు వెళ్లి నిర్వాహకురాలు స్రవంతిని నిలదీసి అడగగా ఏం చేసుకుంటారో చేసుకోండి అంటూ దురుసుగా సమాధానం చెప్పుతుందని గ్రామస్తులు ఆమె పై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గతంలో గ్రామంలోని కొంతమంది వద్ద ఇలాగే డబ్బులు అకౌంట్లలో నుండి డ్రా చేసుకుందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఎస్ బిఐ ఉన్నతాధికారులు వెంటనే స్పందించి పూర్తిస్థాయిలో విచారణ జరిపి తన డబ్బులను స్వాహా చేసిన వినియోగదారుల సేవా కేంద్రం ఆర్గనైజర్ అడ్డగట్ల స్రవంతి పై చర్యలు తీసుకొని తన డబ్బులు తనకు ఇప్పించి న్యాయం చేయాలని బాధితుడు ఆరెల్లి సాంబయ్య కోరుతున్నాడు.

## కామ్రేడ్ ఓంకార్ పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శప్రాయం

**ఎంసిపిఐ(యు)జిల్లా సహాయ కార్యదర్శి నూకల ఉపేందర్.**



గూడూరు, అక్టోబర్ 17 (జనంసాక్షి): బహుజన శ్రామిక వర్గాల సమానత్వం కోసం పోరాటం చేసిన కామ్రేడ్ ఓంకార్ పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శ ప్రాయమని ఎంసి పిఐ(యు) మానుకోట జిల్లా సహాయ కార్యదర్శి నూకల ఉపేందర్ అన్నారు.శుక్రవారం గూడూరు మండల కేంద్రంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు నర్సంపేట మాజీ శాసనసభ్యులు అమరజీవి కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్ 17వ, వర్ధంతిని ఎంసిపిఐ(యు)పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించి, ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించినారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి బందేల వీరస్వామి,ఈసం రామయ్య,కటకం బుచ్చి రామయ్య,గుండాగాని సత్తయ్య,పి.నవీన్, శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు

## బిసి రిజర్వేషన్ల అమలను అడ్డుకుంటున్న కేంద్ర ప్రభుత్వం

**సిపిఎం నాయకులు ఆనంద్ కుమార్**



కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా బ్యూరో అక్టోబర్ 17 (జనం సాక్షి) : బిసి రిజర్వేషన్లను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అడ్డుకుంటుందని సిర్పూర్ నియోజకవర్గ సిపిఎం పార్టీ నాయకులు ముంజంఆనంద్ కుమార్ ఆరోపించారు. శుక్రవారం కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ పట్టణంలోని రాజీవ్ గాంధీ చౌరస్తాలో నిరసన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేసే చట్టానికి అసెంబ్లీలో తీర్మానం చేసి గత ఆరు నెల క్రితం గవర్నర్కు పంపించారు. కానీ గవర్నర్ ఉద్దేశపూర్వకంగా బిసి రిజర్వేషన్ల ఆర్డినెన్స్ కు ఆమోదం తెలపకుండా పెండింగ్లో పెట్టిందని అన్నారు. శుక్రవారం రాజ్ భవన్ ముట్టడికి బయలుదేరిన సిపిఎం రాష్ట్ర నాయకులు కార్యకర్తలను పోలీసులు అరెస్టు చేయడానికి ఆయన ఖండించారు. ఈనెల 18న జరిగే రాష్ట్ర వ్యాప్త బిసి రిజర్వేషన్ల రాష్ట్ర బందుకు తమ పార్టీ పూర్తిగా మద్దతు తెలుపుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు జాడి మల్లయ్య, రవి, చంద్రగిరి రాజన్న, మిట్టపల్లి సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.



# వరి పంటల పరిశీలన

- మండల వ్యవసాయ అధికారి ఎండీ అబ్దుల్ మాలిక్

గూడూరు, అక్టోబర్17(జనంసాక్షి): గూడూరు మండలం రాములు తండా, చిర్రకుంట, పొనుగోడు, గ్రామాలకు చెందిన రైతులు నకిలీ విత్తనాలు వచ్చాయని మండల వ్యవసాయ అధికారి ఎండీ అబ్దుల్ మాలిక్ పిర్యాదు చేయడంతో శుక్రవారం ఆ రైతుల వేసిన వరి పంటలను పరిశీలించారు.వరి పంటలో నాణ్యత లోపించడంతో పాటు థాలు గింజలు అధికంగా ఉన్నాయని,వరి విత్తనాలను విక్రయించిన డిస్ట్రిబ్యూటర్ తో పాటు రైతులతో కలసి పంటలను పరిశీలించామని,ఇట్టి ఈ విషయంపై జిల్లా అధికారికి సమాచారం ఇస్తూ,నకిలీ విత్తనాలైతే విక్రయించిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, నకిలీ విత్తనాల గుర్తించడం కోసం శాస్త్రవేత్తలతో పాటు జిల్లా అధికారులకు తెలియజేయడం జరిగిందని మండల వ్యవసాయ అధికారి ఎండీ అబ్దుల్ మాలిక్ రైతులకు తెలిపారు.

## జస్టిస్ బిఆర్ గవాయిపై దాడిని ఖండిస్తూ ఎమ్మార్పీఎస్ నిరసన



భీమదేవరపల్లి:అక్టోబర్ 17 (జనం సాక్షి) : పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు భీమదేవరపల్లి తహసిల్దార్ కార్యాలయం ముందు శుక్రవారం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిరసన నిర్వహించారు. ఈ సందర్భంగా హుస్నాబాద్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి మాట్ల వెంకటస్వామి మాదిగ మాట్లాడుతూ సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి బిఆర్. గవాయి పై రాకేష్ కిషోర్ దాడి అనాగరికమైందని అది రాజ్యాంగం ప్రజాస్వామ్యంపై దాడి చేసినట్లేనని విమర్శించారు. దళితుడైన గవాయి చీఫ్ జస్టిస్ కావడం కొన్ని ఆధిపత్య వర్గాలకు జీర్ణించలేదని అందుకే ఈ దాడి జరిగిందని పేర్కొన్నారు.దాడి చేసిన వ్యక్తిని వెంటనే అరెస్టు చేసి.దాని వెనుక ఉన్న శక్తులను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ఈ ఘటనపై రిటైర్డ్ న్యాయమూర్తులతో సమగ్ర దర్యాప్తు జరిపించాలని భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని కోరారు.అనంతరం తహసిల్దార్కు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాశ్,మాదుగుల అశోక్ మాదిగ, మహిళా అధ్యక్షురాలు పాపక్క,వేల్పుల రాధ, జెనే రవీందర్, పెండ్యాల కుమారస్వామి,రంగు సంపత్,నాగిండ్ల రాజయ్య,నాగిండ్ల సారయ్య,దాట్ల రాజు తదితరులు పాల్గొన్నారు.

## గూడూరు మండల బీసీ జేఏసీ ఏర్పాటు





గూడూరు,అక్టోబర్17(జనంసాక్షి): రాష్ట్ర బీసీ జేఏసీ పిలుపు మేరకు బీసీలకు విద్య,ఉద్యోగ,స్థానిక సంస్థల్లో 42శాతం రిజర్వేషన్ సాధనే లక్ష్యంగా బీసీ జేఏసీ ఏర్పాటు కోసం ముక్తావరం సత్యనారాయణ అధ్యక్ష తన సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా బీసీ సంఘాల జేఏసీ రాష్ట్ర కమిటీ నాయకుడు పెద్ద కాసు కుమారస్వామి హాజరై బీసీ సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ(జేఏసీ)ని కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.గూడూరు మండల బిసి కుల సంఘాల జేఏసీ చైర్మన్ గా మండలానికి చెందిన విద్యావేత్త,రిటైర్డ్ ఎంఈఓ చీర బిక్షపతి,కన్వీనర్ గా వెంగంపేట గ్రామానికి చెందిన కట్ల విష్ణు ని నియమించారు.

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బీసీ సంఘాల ఆధ్వర్యంలో తలపెట్టిన నేటి బంద్ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు శుక్రవారం మండల వ్యాప్తంగా బీసీ సంఘం నాయకులు పెద్ద ఎత్తున ర్యాలీగా వెళ్లి వ్యాపారం,వాణిజ్యవార్తక,పాఠశాల నిర్వాహకులను,పెట్రోల్ బంక్,హోటల్, యజమానులను కలిసి స్వచ్ఛందంగా బంద్ లో పాల్గొని,బంద్ ను విజయవంతం చేయాలనీ కోరుతూ,బీసీ సంఘాల నాయకులు వారికీ పిలుపునిచ్చారు.

## ఎన్ఎస్ఎస్ జిల్లా కన్వీనర్ గా ముక్క యుగంధర్



చిట్యాల, సెప్టెంబర్ 17 (జనంసాక్షి) : జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎన్ఎస్ఎస్ కన్వీనర్ గా మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీలో లెక్చరర్ గా పనిచేస్తున్న ముక్క యుగంధర్ ను నియమించినట్లు ఎన్ఎస్ఎస్ కాకతీయ యూనివర్సిటీ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ ఈశ్వర్ నారాయణ తెలిపారు. కాగా శుక్రవారం యుగంధర్, పూర్వపు కన్వీనర్ ప్రసన్నకుమార్ నుండి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా యుగంధర్ మాట్లాడుతూ ఈ పదవి తన బాధ్యతను మరింత పెంచిందని, ఉత్సాహంగా రానున్న రోజుల్లో భూపాలపల్లి జిల్లాలో ఎన్ఎస్ఎస్ కార్యక్రమాలు విజయవంతం కావడంలో కీలకపాత్ర పోషిస్తానని తెలిపారు. తన ఎంపికకు సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.

## తెలంగాణ రాష్ట్ర బంద్ కు బిజెపి సంపూర్ణ మద్దతు

**బీజేపీ జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంకటేశ్వర్‌గౌడ్**



మంచిర్యాల ప్రతినిధి, అక్టోబర్ 17, (జనంసాక్షి) : బీసీ సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో రేపు జరగబోయే తెలంగాణ రాష్ట్ర బంద్ కు భారతీయ జనతా పార్టీ సంపూర్ణ మద్దతును తెలియచేస్తుందని ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ పేర్కొన్నారు . శుక్రవారం నాడు మంచిర్యాల పట్టణంలోని బిజెపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ...కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల ముందు కామారెడ్డి లో ఇచ్చిన బీసీ డిక్లరేషన్ హామీలో భాగంగా తప్పుల తడకగా సర్వే చేసి బీసీ లకు అన్యాయం చేసిందని అన్నారు . బీసీలకు నిజమైన రిజర్వేషన్లు ఇవ్వాలి అని బీసీ లను ఆదుకోవాలనే చిత్తశుద్ధి ఈ ప్రభుత్వానికి లేదని ఆరోపించారు . బీసీ జనగణన పేరుతో తప్పుల తడకగా సర్వే చేసి అసెంబ్లీలో తీర్మానం చేసినప్పటికిని భారతీయ జనతా పార్టీ శాసనసభ్యులు శాసన మండలి సభ్యులు అసెంబ్లీలో శాసనమండలిలో బేషరతుగా మద్దతు తెలిపారని గుర్తు చేశారు. అసెంబ్లీలో తీర్మానం చేసి గవర్నర్ గారికి పంపించి కనీస సమయం కూడా ఇవ్వకుండా ఆదరబాదరగా జీవోను విడుదల చేసి ఎన్నికలకు వెళ్లడం ఎంతవరకు సమంజసం అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. రాజ్యాంగ నియమ నిబంధనలకు వ్యతిరేకంగా జీవోను తీసుకురావడం వల్ల ఎన్నికలు నిర్వహించలేని పరిస్థితిలో బీసీలకు అన్యాయం జరిగింది అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సామాజిక వర్గానికి చెందినటువంటి రెడ్డి జాగృతి కి చెందిన వ్యక్తి ప్రభుత్వం జీవో విడుదల చేసిన తర్వాత కోర్టుకు వెళ్లి ఎన్నికలను ఆపడం వెనక రేవంత్ రెడ్డి కుట్ర ఉంది అని అన్నారు.

# జాతీయస్థాయిలో ఈడబ్ల్యూఎస్ కమిషన్ ఏర్పాటు చేయాలి

**ఓసి జేఏసి అగ్రకుల పేదల సదస్సు జయప్రదం చేయాలి**



**నర్సంపేట అక్టోబర్ 17 ( జనం సాక్షి) :** నర్సంపేట పట్టణంలోని రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలోసంఘం అధ్యక్షుడు కంది గోపాల్ రెడ్డి . శుక్రవారం మాట్లాడుతూ ఓసి జేఏసీ. రెడ్డి .వెలమ .కమ్మ. బ్రాహ్మణ. వైశ్య. మార్వాడి . సమావేశం ఏర్పాటు చేయగా ముఖ్యఅతిథిగా ఓసి జె ఏ సి. రాష్ట్ర కన్వీనర్ గోపు జైపాల్ రెడ్డి, రాష్ట్ర నాయకులు వడ్డే చిరంజీవి .మేడవరపు కమలాకర్ రావు. శింగిరికొండ మాధవ శంకర్. గుప్తా ఐనవోలు కృష్ణమూర్తి .లు పాల్గొని మాట్లాడుతూ రాజ్యాంగాన్ని గౌరవించాలని మేము ఏ రాజకీయ పార్టీలకు మరియు ఏ కులాలకు వ్యతిరేకం కాదు అన్ని కులాలకు ఏ రకంగా నైతే రిజర్వేషన్లు ఇస్తున్నారో ఓసీలకు కూడా రిజర్వేషన్లు ఇవ్వాలని మరియు జనరల్ స్థానాలలో అందరికీ అవకాశం కల్పించాలని ఈ డబ్ల్యూ ఎస్ . పై జరుగుతున్న కుట్రలను తిప్పి కొట్టి జాతీయస్థాయిలో ఈడబ్ల్యూఎస్ కమిషన్ ఏర్పాటు చేయాలని వారు కోరారు. కేంద్ర రాష్ట్ర సంక్షేమ పథకాలకు ఈ ఈడబ్ల్యూఎస్ ఆధారంగా పేదలకు అందించాలి. వారు పిలుపునిచ్చారు 19 అక్టోబర్ 2025 రోజు ఉదయం 10:30 గంటలకు వరంగల్ లో బిర్లా ఓపెన్ మైండ్ ఏసీ హాల్లో జరిగే ఓసి జెఏసీ సదస్సుకు నర్సంపేట డివిజన్ నుండి పెద్ద ఎత్తున కులస్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు ఇట్టి కార్యక్రమంలో గోపు జయపాల్ రెడ్డి. కంది గోపాల్ రెడ్డి .ఎర్ర యాకుబు రెడ్డి .నల్ల మనోహర్ రెడ్డి .ఎర్ర జగన్మోహన్ రెడ్డి. శింగిరికొండ మాధవ శంకర్ గుప్తా. వంగేటి గోవర్ధన్ గుప్తా చకిలం కృష్ణమూర్తి గుప్తా. మేడవరపు కమలాకర్ రావు .ఐనవోలు కృష్ణమూర్తి. ముడుంబై మాధవాచార్యులు. చల్ల నరసింహారెడ్డి .బొమ్మనపెల్లి కేశవరెడ్డి .బుర్ర మోహన్ రెడ్డి. తొగరు మల్లారెడ్డి. మోతే తిరుపతిరెడ్డి. గోలి నరసింహారెడ్డి. వడ్డే చిరంజీవి .గుర్రాల రాఘవరెడ్డి. కట్కూరి జైపాల్ రెడ్డి .చెరుకు పెల్లి గోపాల్ రెడ్డి. బొద్దిరెడ్డి నరసింహారెడ్డి. జంగా తిరుపతి రెడ్డి. తదితరులు పాల్గొన్నారు

## జిల్లా బీసీ జేఏసీ కో కన్వీనర్ గా కత్తి సంపత్ గౌడ్ ఎన్నిక

**టేకుమట్ల అక్టోబర్ 17 (జనంసాక్షి) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా బీసీ జేఏసీ కో కన్వీనర్ గా కత్తి సంపత్ గౌడ్ ను నియమించినట్లు భూపాలపల్లి జిల్లా బిసి జేఏసీ చైర్మన్ పైడిపల్లి రమేష్ తెలిపారు. 60 శాతం ఉన్న బీసీలను రాజకీయంగా అణచివేయాలని చూస్తున్నారని, బీసీ రిజర్వేషన్లకు రాజ్యాంగ రక్షణలు కల్పించాలనే ప్రధాన డిమాండ్ లతో బీసీ జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపు మేరకు ఈనెల (అక్టోబర్) 18వ తేదీన తెలంగాణ రాష్ట్ర బంద్ కు పిలుపునివ్వడం జరిగింది ఈ బంద్ రేపటి మన బిడ్డల భవిష్యత్తు కోసమే, మన ఆత్మ గౌరవాన్ని చాటడానికి మన బీసీల ఐక్యతను మరొకసారి రుజువు చేస్తూ రేపటి నుండి 18న నిర్వహించే రాష్ట్ర బంద్ కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. అఖిలపక్ష పార్టీలు, అన్ని రాజకీయ పార్టీలలో ఉన్న బీసీ నేతలతో బంద్ కార్యక్రమానికి సహకరించాలని కోరుతున్నామని జయశంకర్ భూపాలపల్లి జిల్లా బీసీ జేఏసీ కోకన్వీనర్ కత్తి సంపత్ గౌడ్ తెలిపారు

## బిసి జేఏసీ బందుకు బిజెపి సంపూర్ణ మద్దతు

**బిజెపి మండల అధ్యక్షుడు నరహరిశెట్టి రామకృష్ణ**



**శాయంపేట, అక్టోబర్ 17 (జనం సాక్షి) :** బిసి జెసి ఆధ్వర్యంలో నిర్వహించే తెలంగాణ బందుకు బిజెపి సంపూర్ణ మద్దతు తెలుపుతూ బిజెపి మండల అధ్యక్షుడు నరహరిశెట్టి రామకృష్ణ పత్రిక ప్రకటనలో తెలిపారు .ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ రేపు బీసీ జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించే బందుకు అన్ని వర్గాల ప్రజలు, పాఠశాలలు, కాలేజీలు పెట్రోల్ బంకులు, ఇతర వాణిజ్య వ్యాపార సముదాయాల ప్రజలు అందరూ స్వచ్ఛందంగా పాల్గొని రేపటి బందును విజయవంతం చేయాల్సిందిగా కోరారు.

## పంచాయతీ కార్యదర్శులు పారదర్శకంగా పనిచేయాలి

**ఇన్చార్జి ఎంపీడీవో శ్రీనివాసరావు...**



చెన్నారావుపేట, అక్టోబర్ 17 (జనం సాక్షి): గ్రామాలలో పంచాయతీ కార్యదర్శులు పారదర్శకంగా పనిచేయాలని చెన్నారావుపేట ఇన్చార్జి ఎంపీడీవో శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం చెన్నారావుపేట మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గ్రామాలలో ఇందిరమ్మ ఇళ్ళను త్వరితగతిన పూర్తి చేయించాలన్నారు. ఇల్లు ప్రారంభించుకొని లబ్ధిదారులతో వెంటనే ప్రారంభించి పనులు పూర్తయ్యే విధంగా చూడాలన్నారు. ఇంటి పనులను ఎప్పటికప్పుడు వసూలు చేస్తూ ఎస్టీఓలో జమ చేయాలన్నారు. అంతేకాక గ్రామాలలో ఉపాధి హామీ కూలీలతో ఈ కేవైసీ చేయించాలన్నారు. అదేవిధంగా ప్రతిరోజు పారిశుద్ధ్య పనులపై దృష్టి కేంద్రీకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ ఏపీఓ అరుణ, హౌసింగ్ ఏఈ భవ్యశ్రీ, గ్రామపంచాయతీ కార్యదర్శులు, పాల్గొన్నారు.

## మార్కుపేడ్ ద్వారా మొక్కజొన్నలు కొనుగోలు చేయాలి



**గంగారం అక్టోబర్ 17 (జనం సాక్షి) :** గంగారం మండలంలో రైతులు పండించిన మొక్కజొన్న, పత్తి పంటలను ప్రభుత్వ రంగ సంస్థలచే కొనుగోలు చేయించాలని అఖిలభారత ఐక్య రైతు సంఘం మహబూబాబాద్ డివిజన్ ప్రధాన కార్యదర్శి ఈకే బిక్షం అన్నారు.రైతు సంఘం మండల ప్రతినిధి బృందంతో నేడు గంగారం ఎమ్మార్వోకు వినతిపత్రం ఇచ్చారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ఆరుగాలం కష్టపడ్డ రైతులు పండించిన పంటలు ప్రభుత్వం క్వింటాలకు 3000 మొక్కజొన్నలకు,10,000 పత్తికి చెల్లించి కొనుగోలు చేయాలని అన్నారు. ప్రైవేటు వడ్డీ వ్యాపారులు రైతులకు అప్పులు ఇచ్చామని పేరుతో తక్కువ రేటుకు పంట కొనుగోలు చేస్తుంటే ప్రభుత్వం నిమ్మకలేత్తినట్టు వ్యవహరించటం సరికాదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ స్పందించి మొక్కజొన్న పత్తి రైతులకు తగు న్యాయం చేయకపోతే ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు కురుషం రంగయ్య, టీయుసిఐ జిల్లా నాయకులు పూనం రవి, వీరస్వామి, బిక్షం లక్ష్మీనారాయణ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## సుప్రీం కోర్ట్ ప్రధాన న్యాయమూర్తి పై దాడి హేయమైన చర్య

**జిల్లా నాయకులు రామ్ రాం చందర్ మాదిగ.**

**టేకుమట్ల అక్టోబర్ 17 (జనంసాక్షి) :** సుప్రీం కోర్టు ప్రధాన న్యాయ మూర్తి జస్టిస్ గవాయి పైన జరిగిన దాడి ని నిరసిస్తూ టేకుమట్ల తహసీల్దార్ కార్యాలయం ముందు ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు రేణుకుంట్ల శంకర్ మాదిగ ఆధ్వర్యంలో నల్ల జెండాలతో నిరసన కార్యక్రమం నిర్వహించి, తహసీల్దార్ గారికి వినతిపత్రం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు రామ్ రాం చందర్ మాదిగ హాజరై మాట్లాడుతూ సుప్రీంకోర్టుపై ప్రధాన న్యాయమూర్తి సిజెఐ గవాయి పై దాడి చేసిన వ్యక్తులను అరెస్టు చేసి చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని ఎవరైతే దాడికి పాల్పడ్డారో వారిని దాడి వెనుక ఉండి ప్రోత్సహించిన వారిని తక్షణమే అరెస్టు చేసి చట్టబద్ధంగా శిక్షించాలని అదే కాకుండా ప్రధానంగా దళితులపై దాడులను ఖండిస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి ఇల్లందుల శంకర్ మాదిగ,జిల్లా నాయకులు అక్కల రాజయ్య మాదిగ,జేఏసీ కన్వీనర్ నేరెళ్ల రామకృష్ణ గౌడ్, ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు అంబాల కుమార్ మాదిగ, బోయిని శ్రీకాంత్ మాదిగ, ఇల్లందుల సుమన్ మాదిగ, కోలుగూరి నాగరాజు మాదిగ, బొజ్జపెల్లి రాజయ్య మాదిగ, మారపెల్లి సమ్మయ్య మాదిగ, దాసారపు సమ్మయ్య మాదిగ తదితరులు పాల్గొన్నారు..

## 108అంబులెన్స్ ఆకస్మిక తనిఖీ



**గణపురం ,అక్టోబర్ 17 (జనం సాక్షి ):** మండల కేంద్రానికి చెందిన108 ను జిల్లా మేనేజర్ రాజు నాయక్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా మేనేజర్ మాట్లాడుతూ అత్యవసర సమయంలో ప్రజలకు అందుబాటులో ఉండాలని కేసు రాగానే త్వరగా రెస్పాండ్ కావాలని సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఈఏంటి రాజేందర్ ,పైలట్ రషీద్ పాషా పాల్గొన్నారు.

## చీఫ్ జస్టిస్ గావాయ్‌పై దాడి అప్రజాస్వామికం..!

**ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో తాసిల్దార్ కి వినతి పత్రం అందజేత**

**మండల ఇన్చార్జి వాయిలాల స్వామి మాదిగ**



**నూగూర్ వెంకటపురం అక్టోబర్ 17(జనం సాక్షి):** పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాలమేరకు ములుగు జిల్లా జిల్లా నూగురు వెంకటాపురం తహసీల్దార్ కార్యాలయం ముందు ఎమ్మార్పీఎస్ నాయకులు నిరసన తెలిపారు.వెంకటాపురం వాజేడు మండల ఇన్చార్జి వావిలాల స్వామి మాదిగ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ అక్టోబర్ 7, 2025 న భారత సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయి బెంచ్ మీద లాయర్ల వాదనలు వింటున్న సమయంలో రాకేష్ కిషోర్ అనే వ్యక్తి షూస్ విసిరి దాడికి పాలు పడడాన్ని నిరసిస్తూ నూగురు వెంకటాపురం కార్యాలయం ముందు నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అన్నారు. చీఫ్ జస్టిస్ మీద జరిగిన దాడి అనాగరికమైందని అన్నారు.ఈ దాడి ప్రజాస్వామిక స్ఫూర్తి, రాజ్యాంగం మీద జరిగిన దాడిగానే ఉన్నదని తెలిపారు. ఈ దాడి సమస్త భారతీయులను దిగ్భ్రాంతికి గురి చేసిందని,దళిత, పీడిత వర్గాల ప్రజలను తీవ్ర మనోవేదనకు గురి చేసిందని అన్నారు.దేశ ప్రజలందరూ ఈ దాడిని ఖండించారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు వేల్పుల మల్లేష్ మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల సీనియర్ నాయకులు యాసం మహేష్ మాదిగ, కోగిల మల్లికార్జున్ మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల సీనియర్ నాయకులు యాసం రమేష్ మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల నాయకులు వేల్పుల రాజు మాదిగ, చెన్నం గౌతం మాదిగ, పుల్లూరు ముత్తయ్య మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## బీసీలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ



**కాళేశ్వరం , అక్టోబర్ 18 (జనం సాక్షి) :** శనివారం బీసీ జేఏసి ఆధ్వర్యంలో నిర్వహించ తలపెట్టిన బీసీలకు రిజర్వేషన్ల సాధన బంద్ కు బిఆర్ఎస్ పార్టీ యొక్క సంపూర్ణ మద్దతు ఉంటుందని పలిమెల మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు జవ్వాజి తిరుపతి తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అమలు కాని హామీలతో బీసీలను అడుగడుగునా వంచించి మోసం చేసిందని ఎట్టి పరిస్థితుల్లోనైనా 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వకుంటే ఊరుకునే ప్రసక్తే లేదని ఆయన అన్నారు.ఇప్పటికైనా బీసీలు తమ హక్కుల కోసం గల్లీ నుండి ఢిల్లీ దాకా పార్టీలకతీతంగా, సంఘాల కతీతంగా కలిసికట్టుగా పోరాటాలు చేయాలని అందుకు మండల స్థాయిలో మేము సపోర్టుగా ఉంటామని రాష్ట్ర స్థాయిలో బిఆర్ఎస్ పార్టీ నాయకత్వం బీసీలకు అండగా ఉంటుందని ఈ సందర్భంగా తెలిపారు.జనాభాలో 90 శాతం ఉన్న బి సి లు ప్రభుత్వాలు, ప్రభుత్వ పెద్దలు చేసే మోసాన్ని పసిగట్టలేక పోవడం వల్లనే మెజారిటీగా ఉన్న బి సి లకు అన్యాయం జరుగుతూనే ఉందని ఈ సందర్భంగా ఆవేదన వ్యక్తం చేశారు.శనివారం బీసీ జేఏసి ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించతలపెట్టిన బంద్ కు పలిమెల మండలంలోని వ్యాపారులు, విద్యాసంస్థలు, ఉద్యోగులు అందరు కూడా బీసీ సమాజానికి మద్దతుగా స్వచ్ఛందంగా బంద్ లో పాల్గొని వారికి సంఘీభావం ప్రకటించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.